# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 5, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


## కరీంనగర్ ఆర్మ్డ్ ఫోర్సెస్ అనువల్ మొబిలైజెషన్ ముగింపు




16లో...

## మందులోళ్లు.. మాయగాళ్లు!

- జనరిక్ మెడిసిన్స్‌కు బ్రాండెడ్ లేబుళ్లు
- ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయాలు
- అనర్హులు ఫార్మాసిస్టులుగా చలామణి
- ఒకే లైసెన్స్‌పై పలు షాపుల ఏర్పాటు

2లో..



కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో మెడికల్ మాఫియా చాప కింద నీరులా విస్తరిస్తోంది. వైద్య సేవలతో పోలిస్తే మందుల విక్రయాల ద్వారా అత్యధిక లాభాలు ఆర్జించే అవకాశం ఉండడంతో పెద్ద సంఖ్యలో షాపులు వెలిసాయి. కనీస విద్యార్హత లేకున్నా అనర్హులు ఫార్మాసిస్టులుగా చలామణి అవుతూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఒకే లైసెన్స్ ఆధారం చేసుకుని బినామి పేర్లతో మరికొన్ని షాపులు నెలకొల్పి సంబంధిత అధికారులను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారు.

### తెరుచుకోనున్న ముత్యంపేట
## షుగర్ ఫ్యాక్టరీ

- సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో రివ్యూ మీటింగ్
- పాల్గొన్న మంత్రులు శ్రీధర్‌బాబు, రాజనర్సింహ, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : కొన్ని సంవత్సరాలుగా మూతపడ్డ ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీకి మంచిరోజులు రానున్నాయి. మూతబడిన జగిత్యాల జిల్లా మెట్‌పల్లి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించడంపై సచివాలయంలో సంబంధిత అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్, మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లు. ఈ సందర్భంగా మూతబడిన షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించడంపైన ఆర్థిక వనరులు సమకూర్చడం, కర్మాగారానికి సంబంధించిన భూములను విక్రయించకుండా, దానికి సంబంధించిన బకాయిలను చెల్లించిపూర్తి స్థాయిలో ప్రభుత్వమే ఫ్యాక్టరీ నిర్వహించడం వంటి తదితర అంశాలపై సుమారు రెండు గంటల పాటు అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. 2లో...

## మనం కలలు కన్న తెలంగాణ ఇంకా సిద్ధించలే

- జన సైన్యం అవార్డుల ప్రధానోత్సవంలో బండి సంజయ్
- పలు శుభకార్యక్రమాలకు హాజరు



2లో...

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లైనప్పటికీ ప్రజలు కలలు కన్న స్వేచ్ఛాయుత వాతావరణం ఇంకా ఏర్పడ లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.

## కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



2లో...

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలో గల వాల్మీకి ఆవాస సేవా భారతి బాలల సంరక్షణ వసతిగృహాన్ని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు.

# కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుకు ధనిక తేడా పేద తేడాలు ఉండవని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు రావాలని విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు ఏర్పరుచుకుంటే జీవితం సాఫీగా సాగుతుందని అన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే పట్టుదల, కృషితో పాటు కఠోర సాధన అవసరమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డ్రైవర్ నాగన్న విద్యార్థులకు ఒకరోజుకు సరిపడా భోజనాన్ని కావలసిన 3016 రూపాయలను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా వాల్మీకి ఆవాస సేవా భారతి వారికి అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ప్రభాకర్‌రావు, భీమ్‌రావు, డిఎస్పీలు వెంకటస్వామి, రవీంద్రకుమార్ పాల్గొన్నారు.



## మందులోళ్లు.... మాయగాళ్లు

(మొదటి పేజీ తరువాయి..)

అర్హత లేని వారిని సిబ్బందిగా నియమిం చుకుని అరకొర జీతాలు చెల్లిస్తున్నారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్‌తో సంబంధం లేకుండా నేరుగా ఔషధ విక్రయాలు జరుగుతున్నాయి. డాక్టర్లు సూచించిన బ్రాండెడ్ మందులను రోగులకు అందించాల్సి ఉండగా, తమ ఇష్టాను సారంగా నకిలీ కంపెనీలకు చెందిన మందులు అంటగడుతున్నారు. జనరల్ మెడిసిన్స్‌కు బ్రాండెడ్ లేబుళ్ళు అంటించి విక్రయాలు జరుపుతున్నా పట్టించుకునే నాథుడే లేడనే విమర్శలున్నాయి. కాలం చెల్లిన మందులను సైతం అంటగడుతున్న పర్యవేక్షించాల్సిన అధికారులు కార్యాలయాలకు, వివిధ కేసుల పేరుతో న్యాయస్థానాలకు హాజరవ్వడమే దినచర్యగా పెట్టుకు న్నారన్న విమర్శలున్నాయి. దీంతో తనిఖీలు చేసే వారు లేక మెడికల్ షాపుల యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అందిన కాడికి దోచు కుంటున్నారని పలువురు అంటున్నారు. నెలవారి మామూళ్ళ మత్తులో జోగుతున్నట్లు చర్చ జరుగుతుంది. రూపాయి పెట్టుబడికి పది రూపాయలు లాభాలు ఆర్జిస్తు కూడా పలు అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వానికి సైతం చెల్లించాల్సి న పన్నులకు ఎగనామం పెడుతున్నారు. పేషంట్లకు తక్కువ ధర ఉన్న జనరిక్ మందులను ఇచ్చి, ఎక్కువ ధరతో కూడిన బ్రాండెడ్ ఔషధాలు ఇచ్చినట్లుగా రికార్డులు సమర్పిస్తున్నారు. ఏ రోగికి ఏ మందులు ఇస్తున్నారో, వరికరాలు అందిస్తున్నారో, ఖరీదు, చెల్లింపులు తదితర వివ రాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాల్సి ఉండగా పొరపాటున కూడా ఆ విధంగా చేయడం లేదు. తద్వారా ఐటి ఎగవేతకు మార్గం సుగమం చేసు కుంటున్నారు. ఈ రకంగా అప్పనంగా కోట్లాది రూపాయలు అడ్డగోలు గా దోచుకుంటూ అటు ప్రజలకు ఇటు పాలకులను మోసం చేస్తున్న పట్టిం చుకోవాల్సిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరి స్తున్నారు. ఇక డాక్టర్లతో అనుబంధంగా ఉండే షాపుల దందా మరో రేంజ్‌లో ఉం టుంది. ముందుగానే ఆయా వైద్యులతో కుమ్మక్కై అవసరం ఉన్నా లేకున్నా తమ వద్దకు వచ్చే పేషంట్లకు ఇష్టం వచ్చినట్లుగా మందులు రాయాల్సిందిగా అగ్రిమెంట్ చేసుకుంటారు. రోజు లేదా, నెల వారి కమీషన్లు సంబంధిత డాక్టర్లకు ముట్ట చెబుతూ పండుగలు, పబ్బాలకు ఖరీదైన బహుమతులు ఇస్తూ పబ్బం గడుపుకుంటున్నారని బలమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో జరుగుతున్న మెడికల్ మాయా జాలంపై దృష్టి సారించి ఈ ముసుగులో జరుగుతున్న అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి వారి ఆగడాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కరీంనగర్ ఆర్మ్డ్ ఫోర్సెస్ అనువల్ మొబిలైజషన్ ముగింపు



మొదటి పేజీ తరువాయి..

### - పలువురు పోలీస్ అధికారులకు, సిబ్బంది సేవా పథకాలను పోలీస్ కమీషనర్ అందజేత

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో పనిచేసే సాయుధ బలగాల పోలీసులకు నిర్వహించు అనువల్ మొబిలైజషన్ పది రోజుల శిక్షణ కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మోహంతి ఐపీఎస్ మాట్లాడుతూ.. ఈ శిక్షణలో ఆర్మ్డ్ ఫోర్స్‌కి సంబంధించిన బేసిక్ ట్రైనింగ్‌లో నేర్పించే అంశాలన్నిటిపైనా పరేడ్, డ్రిల్, ఆయుధాల వినియోగం, ఫైరింగ్ మొదలగు అంశాలన్నిటిపై తిరిగి అవగాహనా కల్పిస్తామన్నారు. మొబిలైజషన్ ముగింపు సందర్భంగా ఆరు ప్లాటూన్‌లతో కూడిన పరేడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాటూన్ కమాండర్‌గా రిజర్వు ఇన్‌స్పెక్టర్ మోడెమ్ సురేష్ వ్యవహరించి అద్భుతంగా పరేడ్ ప్రదర్శించారన్నారు. శిక్షణలో ప్రతిభ కనబరచిన పలువురు పోలీసు అధికారులు, సిబ్బందికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖలో వివిధ స్థాయిల్లో పనిచేస్తూ ఉత్తమ సేవలందించినందుకు గాను పలువురు పోలీస్ ఉత్తమ సేవలందించిన పలువురు పోలీస్ అధికారులు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పలు సేవా పథకాలను ప్రకటించింది. జిల్లాలో 22 మందికి తెలంగాణ రాష్ట్ర సేవా పథకం, ముగ్గురికి గాను ఉత్క్రష్ట సేవా పథకం, ఇద్దరికీ గాను అతి ఉత్క్రష్ట సేవా పథకాలు ప్రకటించబడ్డాయి. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కి చెందిన ఏఎస్ఐ సయ్యద్ అంజద్, కరీంనగర్ వన్ టౌన్‌కి చెందిన హెడ్ కానిస్టేబుల్ పి.రవీందర్‌లకు అతి ఉత్క్రష్ట సేవా పథకాలు లభించగా, మానకొండూర్, కరీంనగర్ పోలీస్ స్టేషన్‌లలో పనిచేస్తున్న పోలీస్ కానిస్టేబుల్‌లకు ఏ.తిరుపతి, ఎన్.ప్రవీణ్‌కుమార్‌లకు ఉత్క్రష్ట సేవ పథకాలు లభించగా, ఏఎస్ఐలకు స్పెషల్ బ్రాంచ్ నందు పనిచేస్తున్న నూరుద్దీన్, ట్రాఫిక్‌లో పని చేస్తున్న లక్ష్మారెడ్డి, అబ్దుల్ రజాక్, రామడుగులో పనిచేస్తున్న గౌస్ ఖాన్, కరంనగర్ రూరల్‌లో పనిచేస్తున్న కిషన్, దామోదర్‌రావు, కొత్తపల్లిలో పనిచేస్తున్న మల్లయ్య, కరీంనగర్ టూ టౌన్‌లో పనిచేస్తున్న గోపాల్ రెడ్డి, ఆర్మ్డ్ రెజర్వ్‌లో పనిచేస్తున్న సయ్యద్ మొయినుద్దీన్, మల్లారెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు జమ్మికుంటలో పనిచేస్తున్న సారంగధర, రామడుగులో పనిచేస్తున్న జీవన్ రెడ్డి, చిగురుమామిడిలో చేస్తున్న శ్రీనివాస్, తిరుపతి, కరీంనగర్ టూ టౌన్‌లో పనిచేస్తున్న సంపత్, ఆర్మ్డ్ రిజర్వ్‌లో పనిచేస్తున్న తిరుపతి, వీరాస్వామి, కొత్తపల్లిలో పనిచేస్తున్న శ్రీశైలం, ఇల్లందకుంటలో పనిచేస్తున్న శ్రీనివాస్, ఎల్ఎండిలో పనిచేస్తున్న లింగారెడ్డి, ఆర్మ్డ్ రిజర్వుల్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ చంద్రమౌళిలకు తెలంగాణ రాష్ట్ర సేవా పథకాలు లభించాయి. ఆయా పథకాలను ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు సి.రాజు(పరిపాలన), లక్ష్మీనారాయణ(శాంతి భద్రతలు), ఏసీపీలు నరేందర్(టౌన్), కరుణాకర్ రావు(రూరల్), జీవన్ రెడ్డి(హుజురాబాద్), శ్రీనివాస్(స్పెషల్ బ్రాంచ్), ప్రతాప్(ఏఆర్), పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



### తెరుచుకోనున్న
# ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ



మొదటి పేజీ తరువాయి..

దీనిపైన ఒక స్పష్టమైన నివేదికను అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరిని, ఐఎఎస్ అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీ మేరకు మూతబడిన మెట్‌పల్లి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అతి త్వరలోనే చెరుకు రైతులకు తీపి కబురు అందిస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

## మనం కలలు కన్న తెలంగాణ ఇంకా సిద్ధించలే

మొదటి పేజీ తరువాయి..



ఆదివారం ఉదయం ఆర్టీసీ వర్క్ షాపు సమీపంలోని పద్మశాలి హాస్టల్‌లో ఎంపీ లాడ్స్‌కు సంబంధించి రూ.10లక్షల నిధులతో ఏర్పాటు చేసిన భవన నిర్మాణానికి బండి సంజయ్ భూమి పూజ చేశారు. అనంతరం పద్మ కాలనీలో రూ.10లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పద్మశాలి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అక్కడి నుండి కరీంనగర్‌లోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన జన సైన్యం ఆన్‌లైన్ దినపత్రిక అధినేత స్వామి నిర్వహించిన అవార్డుల ప్రధానోత్స వం కార్యక్రమంలో పాల్గొన్నారు. బండి సంజయ్‌తో పాటు నగర మాజీ మేయర్ రవీందర్ సింగ్ తదితరులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. ఏ ఆశయం కోసం రాష్ట్రాన్ని సాధించుకున్నామో, ఆ ఆశయాల కోసం అందరం కలిసి పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కరీంనగర్ పాత్ర మరువలేనిదన్నారు. శ్రీకాంతాచారి, సుమన్, యాదయ్య వంటి ఉద్యమకారులు స్వేచ్ఛాయుత తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలనే త్యాగం చేశారన్నారు. వారి ఆశయాల కోసం మళ్లీ పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులను బండి సంజయ్ సన్మానించారు. వీరితోపాటు దసరా, బతుకమ్మ, సంక్రాంతి పండుగల సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలైన వారికి మెమెంటోలను అందజేశారు. అంతకుముందు ఆర్టీసీ వర్క్ షాపు ఎదురుగా ఉన్న పద్మశాలి భవన్‌లో హాస్టల్ అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పద్మశాలీల పరిస్థితి దుర్భరంగా ఉందని, పద్మశాలీల వృత్తితో జీవనం కూడా గడవలేని స్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో పద్మశాలి సంఘం నేతలు ఆ సామాజిక విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అందులో భాగంగా పద్మశాలి భవనంలో అదనపు గదులను నిర్మించడం ద్వారా మరింత విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించే అవకాశం ఉందన్నారు. అందుకోసం ఎంపీ లాడ్స్ నుండి రూ.10లక్షల నిధులను కేటాయించానని, మళ్లీ ఎన్నికల అనంతరం మరింతగా ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారు. పద్మశాలీ సంఘం నేతలు చేస్తున్న కార్యక్రమాలన్నింటికీ తనవంతు సాయం అందిస్తానని చెప్పారు.



# ఓబులాపూర్‌లో దొంగల బీభత్సం

**- వరుసగా రెండో రోజు చోరీ - భయాందోళనలో గ్రామస్తులు**



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించారు. వరుసగా రెండో రోజు గ్రామానికి చెందిన పోచంపల్లి బాల కిషన్, పోచంపల్లి పోచవ్వల ఇంట్లో దొంగలు పడ్డారు. వివరాల్లోకి వెళితే బాలకిషన్ అనే వ్యక్తి కుటుంబంతో కలిసి ఊరికి వెళ్లి తిరిగి తన ఇంటికి వచ్చి చూసే సరికి ఇంట్లో ఉన్న 40వేల రూపాయల నగదు, అర్ధతులం బంగారం, 5 తులాల వెండిని గుర్తు తెలియని దొంగలు ఎత్తుకొని పోయారని, అలాగే అదే గ్రామానికి చెందిన పోచంపల్లి పోచవ్వ ఇంటిలో పావులెత్తు బంగారం, 7500 రూపాయలు దొంగతనం జరిగింది. వరుసగా రెండవ రోజు దొంగతనం జరగడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కుక్కల దాడిలో 10 గొర్రెపిల్లలు మృతి

**- బోయినిపేటలో దారుణం**



**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేట గ్రామంలోని గొల్లగూడెంలో ఆదివారం కుక్కల దాడిలో 10 గొర్రెపిల్లలు మృత్యువాతపడ్డాయి. గొల్లగూడంకు చెందిన ఆర్కే రాజయ్యకు చెందిన 10 మేకపిల్ల్లలను కంచెలో వేసి మేపుతుండగా ఒక్కసారిగా కుక్కల మంద మేకపిల్లలపైన పడి ఇష్టారీతిలో దాడిచేసి గాయపర్చటంతో 10మేక పిల్లలు అక్కడికక్కడే మృతిచెందాయి. ఈ దాడిలో రాజయ్యకు దాదాపు కూ.1లక్ష రూపాయల మేరకు నష్టం వాటిల్లింది. కాగా బొయినిపేటలో తరుచు కుక్కల మందలు రోడ్డుపైన తిరుగతూ ప్రజలపైన, పశువుల పైన దాడిచేస్తున్నాయని వీటి గురించి గతంలో మున్సిపల్ అదికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. సంఘటన స్థలానికి జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పర్శవేన మోహన్‌యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కల దాడిలలో 10గొర్రెపిల్లలు మృతిచెందటం అమానుషమని గొర్రెల యజమానికి నష్టపరిహారం వచ్చే విధంగా మంత్రి శ్రీధర్‌బాబు దా ్వర ప్రయత్నిస్తామని వారు తెలిపారు. కాగా తనకు జరిగిన నష్టానికి పరిహారం వచ్చే విధంగా అధికారులు సహాయం చేయాలని భాదితుడు వేడుకుంటున్నాడు.

### మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన

## మాజీ మంత్రి రాజేశంగౌడ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సోదరి మధురమ్మ ఇటీవల మరణించగా ఆదివారం వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించి వారికుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ సీనియర్ మంత్రి గొడిసెల రాజేశంగౌడ్ వారితో పాటు జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు పుల్లూరి సత్యనారాయణ,సల్లూరి రాజుగౌడ్ తదితర నాయకులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి జడ్పి చైర్మన్ పరామర్శ



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన కట్కూరి రాంరెడ్డి ఇటీవల మరణించగా, ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం పెద్దపల్లి జిల్లా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు తదితరులున్నారు.

### రెండవ విడత దళిత బంధు రావడం లేదని

## ఇద్దరు ఆత్మహత్యాయత్నం



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని 16వ వార్డుకు చెందిన బొడికెల శ్రీనివాస్ అనే వ్యక్తి రెండవ విడత దళిత బంధు రాదనే బెంగతో మనస్థాపం చెంది ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు మొదటి విడత రావడం జరిగింది. మొదటి విడత డీజే సౌండ్ సిస్టంకి 5 క్షలు మంజూరు అయ్యాయి. ఇంకొన్ని రూపాయలు అప్పుగా తెచ్చుకుని డిజె నడుపుకున్నాడు. కొన్ని రోజులుగా డిజే నడవడం లేదు. కుటుంబం గడిచే పరిస్థితి కనపడకపోవడం ఇదే క్రమంలో దళిత బంధు రెండవ విడత రాదని అందరూ అనడంతో అతనికి అప్పు ఇచ్చిన వారు ఇబ్బంది పెట్టడంతో చేసేది ఏమిలేక మనస్థాపానికి గురై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. అదే విధంగా వీణవంక మండలం బ్రహ్మోణపల్లికి చెందిన గాజుల రజిత దళిత బంధు మొదటి విడత క్రింద ఫోటో స్టూడియో పెట్టుకున్నారు. కెమెరాలకు సంబంధించిన ఇంకా కొన్ని వస్తువులకు 5 లక్షలు సరిపోలేదు. వారి చుట్టాలలో తెలిసిన వారి దగ్గర కొంత మొత్తం అప్పుగా తీసుకుని స్టూడియో నడిపంచుకున్నారు. రెండవ విడత వస్తుందని ఎదురుచూస్తున్న క్రమంలో అనుకోకుండా ప్రభుత్వం మారడం ఇక మాకు దళితబంధు రాదు అనడంతో అప్పు తీరుతుంది. అప్పటి వరకు అప్పు ఇచ్చిన వాళ్ళు ఇంటికి వచ్చి పరువు తీస్తారేమో అనుకుని మనస్థాపం చెంది పురుగుల మంది తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

### గ్రామ శివారులో

## ద్విచక్ర వాహనాలు ఢీ

**- ఒకరి మృతి**



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామ శివారులో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొనగా ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం అమ్మక్కపేట గ్రామానికి చెందిన ఎలాల రవికాంత్‌రెడ్డి డబ్బా గ్రామంలో మృతిచెందిన ఓ వ్యక్తి అంత్యక్రియలో పాల్గొని తిరిగి ఇంటికి తిరిగి వెళ్తున్న క్రమంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. దీంతో రవికాంత్‌రెడ్డి(45) అక్కడికక్కడే మృతి చెందాడు. డబ్బా గ్రామానికి చెందిన గరిగె ప్రసాద్‌కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో అమ్మక్కపేట గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. కాగా మృతుడు రవికాంత్‌కు ఇద్దరు కుమారులున్నారు.

## అధికారులను నిలదీసిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలో పారిశుద్ధ్య నిర్వాహణ సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురి అవుతుంటే ఎమె ్మల్యే, మాజీ ఎమె ్మల్యే, మున్సిపల్ సిబ ్బందిని తమ ఇంట్లో పని చేయించుకుంటున్నారని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలో రెండవ వార్డులో పర్యటించి స మస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఖాజన నుండి చెల్లించిన డబ్బులు వెంటనే రికవరీ చేయాలని కమీషనర్‌కు సూచించారు. ఇక నుండి ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు నయీం, నజీమొద్దీన్, ఎంబేరి సత్యనారాయణ, చెట్‌పల్లి రంజిత్, ముజుబీత్, అప్సర్, ఇర్షాద్, హమీద్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## సుక్మాలో ఎదురుకాల్పులు

## - మావోయిస్టు మృతి

**చర్ల ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా నాగారం పంతబేజి అటవీ ప్రాంతంలో కుంట ఏరియా కమిటీ ఏసిఎం సోధి గజేంద్ర ఏసీఎం పొడియం పద్మా కమాండర్ దుర్రో కోసి సహా 15 మంది మావోయిస్టులు సమావేశం అయ్యారని తెలుసుకున్న పోలీస్ ఉన్నతాధికారులు డిఆర్‌జీ బస్తర్ ఫైటర్స్ బృందాలను కూబింగ్ నిమిత్తం ఆ ప్రాంతానికి పంపారు. పోలీసులు రాకను గమనించిన మావోయిస్టులు వారిపై కాల్పులుకు దిగారు. విధిగా పోలీసు ఎదరు కాల్పులకు దిగారు. పరస్పర కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని గాలించిన భద్రతా బలగాలకు మావోయిస్టు మృతదేహం లభ్యమైంది. అతని వద్ద 12 బోర్ రైఫిల్ పిస్టల్ లభించింది. పరిసరా ప్రాంతంలో కూబింగ్ కొనసాగుతుందని మృతి చెందిన మావోయిస్టు మృతదేహన్ని గుర్తించాల్సి ఉందని సుక్మా పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. కాల్పులు జరిగిన పరిసర ప్రాంతాల్లో భద్రతా బలగాలు సోదాలు నిర్వహిస్తున్నాయి.

## గ్రామ పాలకవర్గానికి యూత్‌సభ్యుల సన్మానం

*తరిగొప్పుల, ఫిబ్రవరి4 (ప్రభాతవార్త) :*



మండలపరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో రెయిన్‌బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు ఆధ్వర్యంలో గ్రామసర్పంచ్ వీరేందర్, ఉపసర్పంచ్ అరుణ ను పాలకవర్గ పదవీకాలం ముగిసిన సందర్భంగా యూత్ సభ్యులు అందరు కలిసి ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, వార్డుసభ్యులు రాజు, యాదగిరి, శ్రీను, రమేష్, నవ్య, లావణ్య, జనమ్మ, యూత్ వైస్ ప్రెసిడెంట్, జొన్నగోని రవీందర్, జనరల్ సెక్రటరీ మంచినీళ్ల రాజకుమార్, కోఆర్డినేటర్ బండరాజు, సభ్యులు మంచినీళ్ల హరిప్రసాద్, అక్తర్, తరుణ్, రాజుగౌడ్, గోరంతల రాజేంద్రప్రసాద్, గ్రామస్తులు ఐలయ్య, పాల్గొన్నారు.

## అండర్ రైల్వేజోన్ పరిధిలో రెండురోజులు నీటిసరఫరా బంద్

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) :*

లోయర్ మానేరు డ్యాం(ఎల్ఎండి) కరీంనగర్ పంప్‌హౌస్ నిర్వహణ మరమ్మతులు కొనసాగుతున్న దృష్ట్యా ఎల్ఎండి నుంచి ధర్మసాగర్ 60ఎంఎల్‌డి రిజర్వాయర్‌కు వచ్చే రా వాటర్ సరఫరా నిలుపుదల చేయడం కారణంగా వరంగల్ అండర్ రైల్వేజోన్ ప్రాంతంలో ఈనెల 5, 6తేదీలలో రెండురోజులపాటు నీటిసరఫరా ఉండదని బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర ఆదివార ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా బల్దియా అండర్ రైల్వేజోన్ పరిధిలోని కరీమాబాద్, శివనగర్, రంగసాయిపేట, శంభునిపేట, తిమ్మాపూర్, సింగారం, మామునూరు, బొల్లికుంట, శాకరాశికుంట, ఎస్ఆర్ఆర్ తోట, ఏకశిలానగర్, కాశీకుంట, ఖిలావరంగల్, ధూపకుంట, వసంతపురం, స్తంభంపల్లి, నక్కలపల్లి, లక్ష్మీపురం, బట్టుపల్లి, కడిపికొండ ప్రాంతాలలో నీటిసరఫరా బంద్ కావడం జరుగుతుందని ప్రజలు సహకరించాలని ఎస్ఈ విజ్ఞప్తిచేశారు.

## పెద్దమ్మగుడిలో భక్తుల సందడి

**పాల్వంచ, ఫిబ్రవరి 4 – ప్రభాతవార్త:**

పాల్వంచ మండలంలోని పెద్దమ్మతల్లి గుడిలో భక్తులు ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో పోటెత్తింది. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి హైదరాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, గౌతంపూర్, సుజాతనగర్, మణుగూరు, భద్రాచలం, బూర్గంపాడు, చంద్రుగొండ, సత్తుపల్లి నుంచి పక్కల జిల్లాల నుంచిభక్తులు పాలొనగని అన్నప్రాసనన్నలు, వాహనపూజలు, తలనీలాలు అమ్మవారికి చీరెలు, ఒడిబియ్యం, బోనాలు సమర్పించారు. ఆలయ ఈవో రజినికుమారి, దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, చింతా నాగరాజు, బండి చిన వెంకటేశ్వర్లు, గంధం వెంగళరావు, మాలోత్ సువాలి పాల్గొన్నారు.

## 7న ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు

**కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**

స్థానిక ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద గల టీటీడీసీ సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వ ప్రధాన మంత్రి విశ్వకర్మ అని పిలవబడే కొత్త పథకంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సదస్సు ఉదయం 10.00 గంటలకు ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం సాంప్రదాయ అసంఘటిత రంగంలో స్వహస్తాలతో లేదా పరికరాలతో ఉత్పత్తులు తయారు చేయువారు తమ తమ వృత్తులలో ఆధునిక ఉపకరణాలు నైపుణ్యంగా వినియోగించుకోవడమని ఆయన అన్నారు. వృతి కళాకారులు, హస్తకళాకారులు సంపన్న సంప్రదాయాన్ని పరిరక్షిస్తూ, మరింత అభివృద్ధి చేయటం, వాటిపై అవగాహన పెంపొందేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ పథకంతో జిల్లాలో అధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ అన్నారు. ఈ అవగాహన సదస్సులో సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొంటారని, కమ్మరులు, స్వర్ణకారులు కుమ్మరులు, వడ్రంగులు, శిల్పులు మొదలైన వృత్తులలో నిమగ్నమై వున్న సాంప్రదాయ చేతివృత్తులవారు, హస్తకళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సత్తుపల్లి జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ డివిజన్ అధ్యక్షుడిగా శ్రీను

*సత్తుపల్లి, ఫిబ్రవరి4, (ప్రభాతవార్త):*

సత్తుపల్లి ఫారెస్ట్ డివిజన్‌లో ఫారెస్ట్ అధికారుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ డివిజన్ స్థాయి కమిటీకి ఈ దిగువ తెలిపిన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అ ధ్యక్షుడిగా బి. శ్రీను డిఆర్ఓ (తల్లాడ), ఉపాధ్యక్షుడిగా ఎం. భరత్ కుమార్ ఎఫ్‌బిఓ (పెరికికుంట), జనరల్ సెక్రటరీ ఎల్. రాంబాబు ఎఫ్‌బిఓ (లోకారం), ఆర్గనైజింగ్ సెక్రటరీ వి. కృష్ణమూర్తి ఎఫ్ఎస్ఓ (భవన పాలెం) , జాయింట్ సెక్రటరీ వి. సాంబయ్య ఎఫ్‌బిఓ (తురకలగూడెం), ట్రెజరర్ ఎండి. అజీం అలీ ఎఫ్‌బిఓ (కల్లూరు) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బి, సాంబు వరంగల్, మురళీ కృష్ణ ఇల్లందు విష్ణువర్ధన్ మహబూబాబాదన, విక్రమ్ కుమార్ మహబూబాబాద్, సతీష్ పాల్వంచ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరైనారు.

## తెలంగాణ పంచాయితీ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కల్లూరు డివిజన్ అధ్యక్షుడిగా చల్లా వీరయ్య

*తల్లాడ, ఫిబ్రవరి 04, (ప్రభాతవార్త)*

తెలంగాణ పంచాయితీ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కల్లూరు డివిజన్ అధ్యక్షుడిగా చల్లా వీరయ్య ఎన్నికయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో నాల్గవ తరగతి ఉద్యోగిగా పనిచేస్తున్న వీరయ్యను వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, ఏన్కూరు మండలాలకు చెందిన నాల్గవ తరగతి ఉద్యోగులు సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధికారిగా వ్యవహరించిన జిల్లా అధ్యక్షుడు ఎండి. పాషా, ప్రధాన కార్యదర్శి దుబ్బాకుల కాషయ్య వెల్లడించారు. వీరయ్య నాల్గవ తరగతి ఉద్యోగుల సంక్షేమం కోసం గతంలో ఎన్నో పోరాటాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమను కల్లూరు యూనిట్ పరిధిలోని సభ్యులందరు ఏకగ్రీవంగా ఎంపిక చేయడం పట్ల హర్షం వెల్లిబుస్తూ ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడతానని అన్నారు. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలిగా పి. శైలజ, గౌరవ అధ్యక్షుడిగా ఎస్‌కె. దస్తగిరి, మహిళా కార్యదర్శిగా కృష్ణవేణి, ఎస్‌కె. లాల్‌సాహెబ్, సిలార్ సాహెబ్, వై. శ్రీనివాసరావు, ఎం. లక్ష్మి, భుక్యా ప్రవీణ్‌కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం…

నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కల్లూరు డివిజన్ అధ్యక్షుడుగా వీరయ్య ఎంపిక కావడం పట్ల తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీనివాస్, దూపాటి భద్రరాజు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, మారెళ్ళ దేవేందర్, షేక్ దస్తగిర్ సన్మానించారు. డివిజన్ పరిధిలో వీరయ్యను ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## సండ్ర నువ్వు చేసిన ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమేనా..?

**- కాంగ్రెస్ నాయకులు**

*తల్లాడ, ఫిబ్రవరి 04, (ప్రభాతవార్త)*

నియోజకవర్గ వ్యాప్తంగా తాను తీసుకొచ్చిన పనులను స్థానిక శాసనసభ్యురాలు నిలిపివేశారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వ్యాఖ్యానించటాన్ని తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు అన్నెం కోటారెడ్డి, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీను, వడ్డే రామారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, రావుల గోపీగౌడ్, వెంకట మైబు, మాజీ ఎంపిటిసి తాళ్ళజోసెఫ్ మాట్లాడుతూ గ్రామాల్లో గత ప్రభుత్వాల హయాంలో సింగరేణి నిధులతో పిడమర్తి నియోజకవర్గ ఇంఛార్జిగా రూ. 5 కోట్లు నిధులు మంజూరు చేస్తే ఎమ్మెల్యేగా ఎన్నికైన సండ్ర ఆ పనులు చేయించకుండా తనకు అనుకూలంగా ఉన్న సర్పంచ్‌లతో కాంట్రాక్టర్లతో పనులు చేయించారని, దెయ్యాలకు వేదాలు వల్లించినట్లు ఆయన చేసిన పనులను నియోజకవర్గ ప్రజలు మరిచిపోలేదని గురువింద సామేతగా ఎమ్మెల్యేగా రాగమయి గెలిచి రెండు నెలలు పూర్తి కాకముందే అధికార యంత్రాంగం, ఎమ్మెల్యే కలిసి పనులు అడ్డుకుంటున్నారని విమర్శలు చేయడం సండ్ర అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. సండ్ర హయాంలో ఉన్న అధికారులే నియోజకవర్గ వ్యాప్తంగా పనిచేస్తున్నారనే అప్పుడే వారిపై విమర్శలు చేయడం తగదని అన్నారు. తల్లాడ మేజర్ పంచాయితీలో రూ. 10 కోట్లతో చేపట్టిన పనులపై బహిరంగ విచారణకు సిద్ధమేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేపై బహిరంగ ఆరోపణలు మానుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే చేసిన ఆరోపణలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, మీరు కూడా చర్చకు సిద్ధమేనా అని నాయకులు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ మల్లిఖార్జునరావు, బాలాజీ నాయక్, కటికి కిరణ్‌కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## పోపా అధ్యక్షునిగా చాప కిశోర్

*కోరుట్ల, (ప్రభాతవార్త)*



జగిత్యాల జిల్లా పద్మశాలీ ఆఫీషియల్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది చాప కిశోర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు ఎన్నికల అధికారిగా జడ్పీ సీఈఓ రఘువరన్ ఆధ్వర్యంలో జరిగాయి. నూతనంగా ఎన్నికైన కిశోర్ మాట్లాడుతూ పద్మశాలీలు సంఘటితంగా ఉండి, ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగాలన్నారు. తన నియామానికి సహకరించిన పెద్దలకు, కులస్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తేజానికి 50కిలోల అటుకుల విరాళం

*రాయికల్, (ప్రభాతవార్త)*



మండలంలోని రామాజీపేట్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతుల నిర్వాహణ సందర్భంగా వారికి ఉత్తేజం అల్పాహారానికై అదే గ్రామానికి చెందిన ప్రస్తుతం జగిత్యాలలో ఉంటున్న పూర్వ విద్యార్థి శ్రీగద్దె గంగాధర్ మొదటి విడుతగా 30కిలోల అటుకులకు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామియాదవ్‌కు విరాళంగా అందజేసి, మరో 20కిలో అటుకులు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు శ్రీగద్దె గంగాధర్, ప్రోత్స హించిన పాఠశాల హిందీ పండిత్ వేల్పుల స్వామియాదవ్ అభినందించారు.

## టీచర్స్ క్లబ్ నూతన నియామకం

*కోరుట్ల టౌన్, (ప్రభాతవార్త)*



పట్టణంలోని టీచర్స్ క్లబ్ నూతన కమిటీ నియామకం ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది. క్లబ్ అధ్యక్షునిగా అందె శివప్రసాద్, ఉపాధ్యక్షులుగా జుంబర్తి శంకరయ్య, రామారావు, ప్రధాన కార్యదర్శిగా కోగిల కృష్ణ, కోశాధికారిగా అంబటి భూమేశ్వర్, సహాయ కార్యదర్శులుగా ఎక్కలదేవి రవి, నడిగడ్డ రాజు, ఆడిటర్లుగా దువ్వ సత్యనారాయణ, కృష్ణరాజన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# గావ్ చలో బస్తీ సెలవు

**ఎండపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రావు హనుమంతరావు సూచనల మేరకు మండల ప్రధాన కార్యదర్శులు ఏర్పాటు చేసిన గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సీనియర్ నాయకులు,కొత్తపేట మాజీ సర్పంచ్ కొమ్ము రాంబాబు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకోదగ్గ అభివృద్ధి ఏం చేయలేదని అన్నారు.ఇప్పుడు మోదీ వల్లే అగ్రరాజ్యాలు కూడా భారతదేశం వైపు చూస్తున్నాయంటే అతిశయోక్తి కాదని



చెప్పారు.నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో గడపగడపకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం అర్హులైన ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాల గురించి,వాటి వల్ల పొందే ప్రయోజనాల గురించి వివరించాలని, గడిచిన 10 సంవత్సరాల్లో భారతీయ జనతాపార్టీ కేంద్ర ప్రభుత్వం భారతదేశానికి చేసిన అభివృద్ధి గురించి వివరిస్తూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మళ్లీ మోడీ ప్రభుత్వమే ఏర్పాటు లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని పిలిపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు పొన్నం నరేష్,మంచికట్ల రవి,సబ్బు సంతోష్, ఉపా ధ్యక్షులు గోపనవేని గంగాచలం, కొత్తపేట బూత్ అధ్యక్షులు నరేష్,రంజిత్,మండల కార్యదర్శి కొదురు పాక అశోక్, నాగరాజు, రమేష్, సందీప్, రామాం జనే యులు, శ్రీను, రవి, నారాయణ, మల్లయ్య, శ్రావణ్, జగన్మో హన్‌రెడ్డి, మధు సూదన్, శ్రీనివాస్,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9న రాజరాజేశ్వర స్వామి దేవాలయ భూమి లీజుకై బహిరంగ వేలం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

ఈనెల 9న టెండర్ జగిత్యాల పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ధర్మశాలకు సంబంధించిన సర్వే నెం.171 నందుసుమారు విస్తీర్ణం రెండు ఎకరాల భూమిలో ఒక సంవత్సర కాల పరిమితితో తేది 01/04/2024 నుండి 31/01/2025 వరకు వివిధ ఎగ్జిబిషన్, సర్కస్ నిర్వహణ నిమిత్తం లీజుకు ఇచ్చుటకు గాను సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం తేది 31/01/2024 బుధవారం రోజున ఉదయం 11 గంటలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ చంద్రశేఖర్ పరిరక్షణలో సదరు దేవాలయ ప్రాంగణంలో నిర్వహించ ున్నట్లు ఆలయ ఈవో వేణుగోపాల్‌రావు తెలి పారు. ఆయన ఈవో మాట్లాడుతూ ఇట్టి టెండర్‌లో అధికంగా పాట రూ.18,05,005/-లు రాగా ఇట్టి హెచ్చుపాట దేవాల యమునకు గత సంవత్సరం ఆగస్టు నెలలో నిర్వహించిన టెండర్‌ను పొల్చి చూడగా హెచ్చుపాట దేవాలయమునకు లాభాదాయకం కాదు అని భావించి ఉప కమిషనర్ వరంగల్, పరిరక్షణ అధికారి సూచనల మేరకు వాయిదా వేసినట్లు తిరిగి వేలం పాట 9/02/2023 రోజున నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## మున్నూరుకాపు రాష్ట్ర నేతలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

మున్నూరుకాపుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మున్నూరుకాపు సంఘం సెక్రటరీ జనరల్ హరి అశోక్‌కుమార్,యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆరే దశరథం, ప్రధాన కార్యదర్శి మహేంధర్‌లు ప్రభుత్వంను కోరారు. ఆదివారం హరి నర్సయ్య,పుప్పాల నారాయణ, పటెండ్ల స్మారక భవన్‌లో జిల్లా మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తమ సంఘాల ఆధ్వర్యంలో హైదరా బాద్‌లో రాష్ట్ర బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది



శ్రీనివాస్‌లను కలిసి పలు సమస్యల పరిష్కా రానికి వినతిపత్రం సమర్పి ంచామన్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, హైదరాబాద్‌లో మున్నూరుకాపు భవన్ నిర్మాణం కోసం 5 ఎకరాల స్థలం, నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని, కాంగ్రెస్‌పార్టీ ఇవ్వబోతున్న నామినేటెడ్ పోస్టుల్లో మున్నూరు కాపులకు జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని బిసి డి గ్రూపులో ఉన్న మున్నూరు కాపులను బిసి ఏ గ్రూప్‌లోకి మార్చాలని, ప్రతి జిల్లా కేంద్రంలో జిల్లా మున్నూ రుకాపుల సంఘ భవనాలకు స్థలాలు, నిధులు మంజూరు చేయాలని,ఆ వినతిపత్రంలో కోరామన్నారు.ఈ సమావేశంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు చిలుక రమేష్,జిల్లా మున్నూరుకాపు యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండారి విజయ్,కార్యదర్శి క్యాస రఘునందన్‌రెడ్డి,జిల్లా యువజన ఉపాధ్యాక్షుడు చిందం మనోహర్‌పటేల్, మహిళా జిల్లా అధ్యక్షు రాలు పి.విజయ, ప్రధాన కార్యదర్శి గంగజల, జిల్లా, డివిజన్,మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హబ్సిపూర్‌లో ప్రత్యేక పశువైద్య శిబిరం

**జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :**



జగిత్యాల రూరల్ మండలం హబ్సిపూర్ గ్రామంలో ఆదివారం జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ అధికారి కోటిచింతల వేణుగోపాల్‌రావు కోరుట్ల పశువైద్య కళాశాల డీన్ మధవరావు ఆధ్వర్యంలో పివి నర్సింహరావు విశ్వవిద్యాలయం కోరుట్ల పశు వైద్యశాల జాతీయ సేవా పథకం కింద ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు.15 చూడి పశువులకు చికిత్సలందించి మందులు పంపిణీ చేశారు.210 పశువులకు జనరల్ చికిత్సలు అందించారు.ఎనిమిది పశువులకు తిమ్మిరి కేసులకు సర్జరీ చేసి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పశువైద్య కళాశాల అధ్యాపకులు డాక్టర్ సుష్మ డాక్టర్ విశాల్,డా.రాజేశ్వరి,డా.రాజవర్ధన్,సాగర్,కల్లెడ పివిసి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.హిమజ,వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ కందుకూరి పూర్ణచందర్,రాజేష్,దైవవీణ ఆఫీస్ సబార్డినేట్స్ వెంకటమ్మ,రాజు,అనిత,డైరీ గ్రామ శాఖ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్,పాడి రైతులు పాల్గొన్నారు.

# హోటల్ ఆనంద్ భవన్‌ను సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

పట్టణంలోని మున్సిపల్ పార్క్ ఎదుట గల టౌన్ హాల్ (కళా భవన్)లో ఒప్పంద నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆనంద్ భవన్ హోటల్‌ను ఆదివారం తెల్లవారు జామున మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తెల్లవారు జామున 5 గంటలకు




మున్సిపల్ అధికారులు టౌన్ హాల్‌కు చేరుకొని అందులో పనిచేస్తున్న సిబ్బందిని బయటకు పంపి సీజ్ చేసినట్లు సమాచారం. నిబంధనలు విరుద్ధంగా టెండర్ దక్కించుకున్న నాటి నుండే నిర్వాహకులు నిర్వహణ తీరుపై అనేక ఆరోపణలు ఎదుర్కొంటు న్నారు.ఈ క్రమంలోనే ఆనంద్‌భవన్ హోటల్‌ను సీజ్ చేయడం జగిత్యాల పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

# జగిత్యాల వార్త

## పశువైద్య శిబిరం ప్రారంభించిన జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



జగిత్యాల రూరల్ మండల మోరపల్లి గ్రామంలో కోరుట్ల పశువైద్య కళాశాల వారు జగిత్యాల జిల్లా పశువైద్య,పశు సంవర్ధక శాఖ,జగిత్యాల జిల్లా వారి సహకారంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, ఎంపిటిసి భూమారెడ్డి,మాజీ ఎంపిటిసి రాజేంధర్,నాయకులు గంగారాం, కమాలాకర్,పశువైద్య కళాశాల డీన్,ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్-ఫూ నేర్చుకోవడం ద్వారా ఆత్మ స్థైర్యం పెరుగుతుంది

**ధర్మపురి,ప్రభాతవార్త :**



కుంగ్-ఫూ నేర్చుకోవడం ద్వారా ఆత్మస్థైర్యం పెరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలు చిన్నతనం నుండే కుంగ్-ఫూ నేర్చుకునేలా ప్రోత్స హించాలని డ్రాగన్ స్వార్డ్ కుంగ్-ఫూ అకాడమీ ఫౌండర్ రాజమల్లు అన్నారు.ధర్మపురి మండల కేంద్రంలోని ఎస్సార్ గార్డెన్‌లో ఆదివారం డ్రాగన్ స్వార్డ్ కుంగ్-ఫూ ఆధ్వర్యంలో బెల్ట్‌ల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా 150 మంది వ విద్యార్థులకు బెల్ట్‌లు సర్టిఫికేట్లు అందజేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆత్మసైర్యంతో పాటు ఆత్మరక్షణ కోసం కుంగ్-ఫూ నేర్చుకోవడం తప్పనిసరి అని సూచించారు.ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రెసిడెంట్ రాజేందర్,జనరల్ సెక్రటరీ కస్తూరి ప్రవీణ్,సీనియర్ మాస్టర్లు రమణ,ముజాహిద్,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతాపార్టీ శక్తి వందన్ అభియాన్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

నిజామాబాద్‌లో భారతీయ జనతాపార్టీ శక్తి వందన్ అభియాన్ మహిళా స్వయం సహకార సంఘం ఎన్‌జివో సంపర్క అభియాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ, నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ,నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారితో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ డా.భోగ శ్రావణి.



# వైద్య శిబిరానికి విశేష స్పందన

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. కోరుట్ల పట్టణంలోని మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో డా.ఎన్.సంతోష్‌కుమార్ శ్వాసకోస వ్యాధి వైద్య నిపుణులు గ్రామస్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరంలో సుమారు 150మంది పెషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశ్శారు. ఇట్టి వైద్య శిబిరంలో గ్రామస్థులు నేమూరి సత్యనారాయణ, పతంగి వెంకటేష్,



హాస్పిటల్ ఇంచార్జి గోపి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# మహిళకు మెరుగైన వైద్యానికి 4 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలం కేంద్రంకు చెందిన తాటిపాముల ప్రియాంక అనే మహిళ గుండె సంబంధిత వ్యాధీతో బాధపడుతుండగా ఆమె హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ప్రభుత్వం నుండి 4 లక్షల ఎల్ఓసి ప్రతిని ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కటకం వినయ్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు కోరేపు వెంకటేష్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, గుర్రం రంజీత్, కుసుమ వివేక్ పాల్గొన్నారు.

**మన నేస్తం హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ 10వేలు అందజేత....**

కాగా మన నేస్తం హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సభ్యులు ఆదివారం ప్రియాంక వైద్య చికిత్సల నిమిత్తం రూ. 10వేల రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మ్యాదరి లవన్, మహమ్మద్ నాఫీజుద్దీన్, కొక్కుల అజయ్, బొట్ల శేఖర్, బండారి చందన్, తాళ్ళ రోహిత్, తాటిపాముల సాయి, తరుణ్, కొక్కుల వేణు, ఉంగరాల సంజయ్, వడ్లకొండ సాయి, రుద్రోజి రంజీత్ పాల్గొన్నారు.

# మాల సంఘ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని చెన్నూరు ఎమ్మెల్యేకు వినతి



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి పాత తాలుకా మాల సంఘ భవ నిర్మాణానికి నిధులు రూ.25లక్షల కేటాయిం చాలని కోరుతూ మెట్‌పల్లికి విచ్చేసిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి పాత తాలుకా మాల సంఘం ఆధ్వర్యంలో రాచమల్ల సురేష్ శనివారం రాత్రి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు సురేష్ మాట్లాడుతూ ఇట్టి సంఘం 1960సం.లో స్థాపించగా ఇప్పుడు ఇది పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని ఇట్టి సంఘం భవనం నూతన కాంప్లెక్స్ నిర్మించడానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

# ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలని వినతి



**ఓదెల, ప్రభాతవార్త:**

తెలంగాణ ఉద్యమకారుల నాయకులు చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామిని, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటుకు కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా కేవలం కేసులు ఉన్నవారికి కాకుండా ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసిన వారికి కూడా పథకం వర్తించేలా సిఎం దృష్టికి తీసుకువెళ్ళాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమ కారులు తమ జీవితాలు త్యాగం చేశారని, అన్ని విధాల నష్టపోయారని, గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తీవ్ర నిరాశతో ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో తమను గుర్తించి ఆదుకుంటారో ఏమో అని ఉద్య మకారులు వెయ్యి కళ్ళతో ఎదురుచూ స్తున్నా రని, ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పా టు చేసి రాష్ట్రంలో ఉన్న ఉద్యమకారుల అందరికి న్యాయం జరిగేలా చూడాలని కోరా రు. ఈ కార్యక్రమంలో మాడ నారాయణ రె డ్డి, సుధాకర్, రాజన్న, ప్రకాష్, సత్యనారాయ ణ, శంకర్, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

# జాతీయ పురస్కార అవార్డు అందుకున్న మాజీ సర్పంచ్ ఒజ్జ కోమలత శ్రీనివాస్

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని అబ్బిడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఒజ్జ కోమలత శ్రీనివాస్ లకు జాతీయ పురస్కారం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా యువ చైతన్య వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో శ్రీ సాయి కృష్ణ సేవా సమితి, శ్రీ విశ్వకర్మ సేవా సమితి, తెలుగు వెలుగు సాహితి వేదిక, విశ్వకర్మ గాయత్రి నాట్య కళ వేదిక సౌజన్యంతో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల్లో భాగంగా జాతీయ పురస్కారాల మహోత్సవం కార్యక్రమాన్ని హన్మకొండలో ఆదివారం నిర్వహించారు.

అబ్బిడిపల్లి గ్రామ సర్పంచ్ గా ఒజ్జ కోమలత శ్రీనివాస్ ఉన్న సమయంలో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు ఎంతో కృషి చేశాడని, గ్రామంలో ఎంతో అభివృద్ధి చేసి గ్రామంలో పారిశుద్ధ్యాన్ని నిర్మూలించి అదే విధంగా గ్రామంలో ఎన్నో సేవలు చేశారని, వాటిని గుర్తించి మాజీ సర్పంచ్ ఒజ్జ కోమలత శ్రీనివాస్ లను ఘనంగా శాలువాలతో సన్మానించి తెలుగు వెలుగు మహానంది జాతీయ గౌరవ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈ జాతీయ పురస్కారాన్ని అందుకున్న మాజీ సర్పంచ్ ఒజ్జ కోమలత శ్రీనివాస్ లకు గ్రామ ప్రజలు, స్నేహితులు వారికి అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.



# కాంగ్రెస్‌లో చేరిన టిజెఎస్ నాయకుడు

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

తెలంగాణ జనసమితి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్కా కమలాకర్ శనివారం రాత్రి వేళలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మెట్‌పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి, పిసిసి డెలిగేట్ సభ్యులు కమలాకర్‌కు పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేసి దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని సిఎం రేవంత్‌రెడ్డి నిలుపనున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎలాల జలపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మరిపెల్లి మల్లయ్య, ఆనంద్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు జువ్వాడి, కొమొరెడ్డిలకు సన్మానం

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మల్లాపూర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మల్లాపూర్‌కు విచ్చేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్‌లకు మాజీ జడ్పిటిసి ఎలాల జలాపతిరెడ్డి ఆదివారం ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోయిని హన్మండ్లు, బైరవేణి శశిగౌడ్, మండలాధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిలు మరిపెల్లి సత్తమ్మ మల్లయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, జీవన్‌రెడ్డి, నారాయణరెడ్డి, రమేస్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పశువుల అంగట్లో అంత దోపిడీ

**-నియమ నిబంధనాలకు తూట్లు**
**-సంబంధిత అధికారుల కను సైగలో అమ్మకాలు కొనుగోలు**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండల కేంద్రంలో గత 15 సంవత్సరాల నుండి పశువుల సంత వేలం పాట పాడి సదరు వ్యక్తుల వద్ద నుండి రూ.10 నుండి 15 లక్షల వరకు గ్రామపంచాయతీకి అదాయము సమకురేది. రాను రాను నేడు పశువుల సంత దివాలా తియ్యగా పాట పాడిన వారిది అడిందే అటా పాడిందే పాట, పాటలో గెలుపొందిన వారు డబ్బును చెల్లించక ఆ యొక్క డబ్బు విడుతల వారీగా గ్రామపంచాయతీ కట్టి అభివృద్ధి కోసం వాడుతుంటారు. పశువుల సంత సంవత్సరం ఒకసారి మార్చి, ఏప్రిల్ మాసంలో ముందు డిడి రూపంలో గ్రామపంచాయతీ చెల్లించి, వేలం పాటలో పాల్గొంటారు. కానీ గ్రామ పంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ రాజ్ డిపిఆర్ఓ ఆదేశాలను అనుసరిస్తూ నడుసుకోవాలి, కానీ పశువుల వేలం పాడింది ఒకరు కాగా పశువుల సంతలో వేరే వాళ్ళు వసూళ్లు చేస్తూ గొర్రె, మేకకు రూ.100 తీసుకోవాలని నిబం ధనాలు ఉండగా, కానీ సదర్ వ్యక్తులు ఒక్క గొర్రెకు రూ.200, రూ.250 వరకు కమిషన్లు తిసుకొనగా కొనే వారు అమ్మే వారు లబో దిబో అని వారి వద్ద నుండి అందినకాడికి దోసుకుంట్టున్నారని వారు తెలిపారు. అంగట్లో పశువులకు నీటి సౌకర్య ముతో పాటు సంతకు వచ్చినవారికి టెంటు, మంచి నీటి సౌకర్యంతో పాటు మొద లైనవి కల్పించాలని డిమాండ్ గ్రామపంచాయతీ టెండర్ ప్రక్రియలో ఉండాగ వాటిని సదరు వ్యక్తులు లెక్కచేయకుండా విచ్చలవిడిగా వ్యాపా రం చేస్తూ



అమ్మకం దారులు, కొనుగోలు దారులు దగ్గర నుండి అందిన కాడికి దోచు కుంటూ ఉండగా పంచాయతీ అధికారులు డిపిఆర్ఓ, జిల్లా అధికారులు చూసి చూడ నట్టుగా వదలడంపై ప్రజలు మండి పడుతున్నారు. స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శులు పశువుల సంతను సందర్శించి, నియామ నిబంధనాలను పాటించని వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పార్కింగ్ లేదాయె... రోడ్డు వారగా నిలుపుడాయె...!

**-వాహనదారుల అవస్థలు**
**-వ్యాపారులకు హెచ్చరికలు**
**-మరి తోపుడు బండ్ల మాటేమిటి?**

పరకాల-ప్రభాతవార్త:

పరకా లలో ప్రధాన కూడళ్ల ప్రాంతాలలో పార్కింగ్ స్థలాలు లేవు.దాంతో వాహనదారులు రోడ్డు ప్రక్కన వాహనాలు నిలుపుతున్నారు.ఈ క్రమంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పురపాలక సంఘం తమ దుకాణాల ముందు ఉన్న రేకుల షుడ్లు,పందిర్లను తొలగించుకోవాలని వ్యాపా రులకు హెచ్చరికలు చేయడం గమనార్హం. ఇదితా ఉంటే పరకాల- హన్మకొండ- హుజు రాబాద్- అంబాల రహాదారులో రోడ్డుకు ఇరువైపులా తోపుడు బండ్లు పెట్టుకొని వ్యాపారుల పాలిట ఆటంకంగా మారిపోయారు.ఆ వ్యాపారుల వద్దకు వచ్చే వారు రోడ్డు వారగా వాహనాలు నిలుపాల్సిన దుస్థితి నెలకొంది.దుకాణాల ముంతు అక్రమంగా పెట్టుకుంటున్న తోపుడు బండ్లను వాహనదారులు ఆయా వ్యాపారుల వద్దకు వెళ్లే అవకాశం ఉంటుంది.అయినా దీనిని పరిగణలోకి తీసుకొకుండా ఏకంగా వ్యాపారులే రోడ్డు ప్రమాదాలకు కారకులు అవుతున్నట్లుగా పురపాలక సంఘం కమిషనర్ హెచ్చరికలు చేయ డంతో వ్యాపారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. పుండు ఒకచోట ఉంటే మందు వేరే చోట రాసి నట్లు అన్న చందంగా కమిషనర్ హెచ్చరికలు పలు వురు వ్యాపారులుపై విధంగా విమర్శి స్తున్నారు.

**పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలి...!**

పరకాల పురపాలక సంఘం పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద పార్కింగ్ స్థలాలు ఏర్పాటు



చేయాలని వాహనదారులు డిమండ్ చేస్తున్నారు. ఒకవైపు పోలిసులు రోడ్డు పక్క నిలిపిన వాహ నాల ఫోటోలు తీసి చలానులు పంపి స్తున్నారు. వహానల తనిఖీల పేరుతో గంటల తరబడి అడ్డుకుంటు న్నారు.ముందుగా అసలు సమ స్యకు పరిష్కారం ఎక్కడా అని సరి దిద్దా ల్సిన అవసరం ఎంతయినా ఉందని పలువురు చెబుతున్నారు.

# సర్పంచ్‌ల రక్తాన్ని గత ప్రభుత్వం పీల్చుకతింది

**-గత ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేయలేదు**
**-కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు సర్పంచ్‌లు అండగా నిలిచారు**
**-సర్పంచ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త

గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్‌ల రక్తాన్ని పీల్చుకతిని వారి శ్రమను దోపిడి చేశారని మహబూ బాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు. రాష్ట్రంలో సర్పంచ్‌ల ఐదేళ్ల పదవికాలం ముగిసినందున నియోజకవర్గంలోని ఆయా గ్రామాల 28మంది సర్పంచ్‌లను జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డితో కలసి ఆదివారం శాలువాలతో సన్మానించి మెమో ంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హంగుఅర్భాటాలతో నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి ఆ గ్రామాలకు కనీస నిధులు కూడా మంజూరు చేయలేదని ఆరో పించారు. సర్పంచ్‌ల తమ సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేశారని ఈ సందర్భంగా వారిని అభినందించారు. కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్న సమయంలో సర్పంచ్‌లు అండగా నిలిచి పార్టీ బలోపేతానికి ఎంతో కృషిచేశారని వారికి పార్టీ ఎప్పుడు రుణపడి ఉంటుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా వాటన్నింటిని లెక్క చేయకుండా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెవడానికి ఆహర్ని శలు కృషి చేశారని కొనియాడారు. అదే విధంగా నియోజక వర్గంలో నా గెలుపులో కీలకపాత్ర పోషించి పార్టీని విజయతీరాలకు చేర్చారని అన్నారు. ఇప్పుడు గ్రామాల్లో మీరు పదవి విరమణ చేసినప్పటికీ మీ సేవాలు గ్రామా లకు అవసరం ఉన్నాయని అన్నారు. వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలతో మమేకమైన నాయకున్ని మీ సూచన మేరకే సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించడం జరుగు తుందన్నారు. జిల్లాలో 90శాతం సర్పంచ్‌ల



సీట్లను కాంగ్రెస్‌పార్టీ కైవసం చేసుకోవాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. గత ఐదు సంవత్సరాల పరిపాలనలో ఎలాంటి గుర్తింపు లేకున్నా ఈ సత్కారంతోనైనా వారికి ఒక గుర్తింపు లభిస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాం త్‌రెడ్డి, చుక్కల ఉదయ్‌చందర్, మిట్టకంటి రాంరెడ్డి, వెన్నం లక్ష్మారెడ్డి, పోతురాజు, అల్లం నాగేశ్వ ర్‌రావు, దస్రునాయక్, సురేందర్‌గౌడ్, ప్రభాక ర్‌గౌడ్, ఘనపురం అంజయ్య, సత్య పాల్‌రెడ్డి, విజయలక్ష్మి, సత్యమనోరమ, ఆయా గ్రామాల సర్పంచ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం

చిల్పూర్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామ మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి వెంకటయ్య గౌడ్ ఆదివారం మరణించారు. ఈవిషయం తెలిసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంకటయ్యగౌడ్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ ఆనుభూతిని తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన వెన్నంటి ఉన్న వెంకటయ్య మరణం తీరని బాధను కలిగించిందని, ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో మామిడాల లింగారెడ్డి, ఎడవెల్లి కృష్ణారెడ్డి, ఇల్లందుల హరిబాబు, జగం యాదగిరి, మాలోతు రమేష్‌నాయక్, శ్యాంకుమార్‌రెడ్డి, పార్ట కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నేతకు సన్మానం

మహబూబాబాద్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ హామిలైన ఆరు గ్యారెంటి పథకాలను ప్రజలకు వివరించడంలో ప్రతిభ చూపినందున ఇటీవల హైద్రాబాద్‌లో టిపిసిసి ఇంచార్జ్ దిపాదాస్ మున్షి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి చరణ్‌కుమార్‌ను ఆదివారం పార్టీ కార్యాలయంలో జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటిలను గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించి పార్టీ గెలుపుకై కృషిచేశాడని కొనియాడారు. పార్టీలో చురుకుగా పనిచేసే వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. కాంగ్రెస్‌పార్టీని నమ్ముకొని ఉన్న ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య, జిల్లా అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, వార్డు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి ఎమ్మెల్యే పరామర్శ

కురవి,ఫిబ్రవరి4,ప్రభాతవార్త



మండ లంలోని రేకుల తండాలో ఇటీవల రోడ్డు ప్రమా ధానికి గురై గాయపడ్డ బానోత్ ప్రతాప్ నాయక్‌ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే రామ చంద్రు నాయక్ పరా మర్శి ంచారు. అధైర్య పడొద్దని ధైర్యంగా ఉండాలని భరోసా క ల్పి ం చా ర ు . కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు ఎస్ఆర్ఎస్ కాలువ బ్రిడ్జి పనులు, రాచంద్రాపురం నుండి తిర్లాపురం ధార్‌రోడ్డు, ఇతర రోడ్ల మీద చర్చించి వచ్చే బడ్జెట్‌లో మంజూరు అయ్యేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు లాలనాయక్, సీనియర్ నాయకులు లింగ్యనాయక్, నారాయణరాజేందర్‌కుమార్, కృష్ణరావు, బాలనాయక్, అంజయ్య, అవిర మోహన్‌రావు, వీరభద్రం, శ్రీనివాస్, తండావాసులు తదితరులు ఉన్నారు.

## సీడీపీఓ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి 17వ ర్యాంకు

**బానోతు అనూష ను అభినందించిన ఎస్టీయు జిల్లా ప్రధానకార్యదర్శి మధూసూదన్**

ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సిడిపిఓ ఫలి తాల్లో ములుగు మండలం పత్తిపల్లి గ్రామానికి చెందిన బానోతు అనూష (హాల్ టికెట్ నెం.2131400786) రాష్ట్ర స్థాయిలో 17 వ ర్యాంకు సాధించి ఉద్యోగం పొందింది. 10 వ తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ పత్తిపల్లి పాఠశాలలో విద్యను అభ్యసించిన అనూష ఉపాధ్యా యుల ప్రోత్సాహంతో లక్ష్యం సాధించారు. ఈ సందర్భంగా ఆమె గురువు స్టేట్ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధూసూదన్ ప్రత్యేకంగా అభి నందించారు.





# లక్షలు వెచ్చించారు-లక్షణంగా వదిలేశారు

**- ఓపెన్ జిమ్ నిర్వహణ పట్ల నిర్లక్ష్యం**

**ధర్మపురి,ప్రభాతవార్త :** ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గతేడాది క్రితం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ నిర్వహణ పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండగా కొన్ని పరికరాలు ఊడిపోయాయి.దాంతో ప్రమాదం జరగకుండా జిమ్‌కు వచ్చే సాధకులు వాటిని అక్కడే పక్కకు పెట్టారు.లక్షలాది రూపాయల ప్రభుత్వ వ్యయంతో ఓపెన్ జిమ్‌ఏర్పాటు చేయగా నాణ్యత లోపంతో కూడిన పరికరాలను ఏర్పాటు చేశారని గతంలోనే స్థానికులు ఆరోపించారు.కాగా వాటి నిర్వహణ పట్లసైతం నిర్లక్ష్యం వహించడంతో కొన్ని పరికరాలు చెడిపోయాయి.చెడిపోయిన పరికరాలను మరమ్మత్తులు చేసి మళ్లీ బిగించకపోవడంతో అక్కడే వదిలేశారు.మైదానంలో పడేసి ఉన్న పరికరాన్ని ఎవరైనా ఎత్తుకెళ్లే అవకాశం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి



చెడిపోయిన పరికరాలను మరమ్మత్తులు చేయించాలని ప్రతిరోజు జిమ్ చేయడానికి వచ్చే స్థానికులు కోరుతున్నారు.

## ట్రాస్మ జిల్లా జగిత్యాల అధ్యక్షునిగా శ్రీధర్‌రావు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల యాజమాన్య సంఘం ట్రాస్మా జిల్లా అధ్యక్షునిగా బోయినపల్లి శ్రీధర్‌రావు,ప్రధాన కార్యదర్శిగా బి.మహదేవ్,కోశాధికారిగా కృష్ణ ప్రసాద్,జిల్లా గౌరవ అధ్యక్షుడిగా భోగ రవి ప్రసాద్,జిల్లా ముఖ్య సలహాదారుడిగా దినేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం జరిగిన జిల్లా ట్రాస్మా సమావేశంలో మొదటగా పరిమిత ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో మంతన్ 2024 పేరుతో విద్యా వ్యవస్థలో మార్పులు,పలు అంశాలు,సమస్యలపై చర్చించారు.అనంతరం ట్రాస్మా రాష్ట్ర ముఖ్య సలహాదారు శేఖర్‌రావు,అధ్యక్షతన జిల్లా ఎన్నికలు నిర్వహించారు. అసోసియేటెడ్ ప్రెసిడెంట్‌గా ఆనంద్‌రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షులుగా ముత్యాల రాజిరెడ్డి, కె.మహేంధర్, సిహెచ్.శ్రీధర్‌లను ఎన్నుకున్నారు.అలాగే జిల్లా సహాయ కార్యదర్శులుగా గోపి, శంకర్‌శర్మ, దయానంద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంగాధర్, మల్లేశం, శ్రీనివాస్, స్పోక్స్ పర్సన్‌గా ఉమాకాంత్,స్పోర్ట్స్ సెక్రటరీగా ఎం




ఏ భారీ, ఎగ్జామినేషన్ సెక్రటరీగా అశోక్,కల్చరల్ సెక్రటరీగా గంగాధర్‌లతో పాటు కార్యవర్గ సభ్యులుగా బి.నారాయణ, ఎన్.రాజు, ఎ.దయానంద్, ఆర్.శ్రీనివాస్, ఎన్.రమేష్, ఈ.గంగాధర్, ఎం.శ్రీనివాస్‌రావులను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా రవీంద్రరావు, రాబర్ట్, మహేష్‌లు వ్యవహరించారు.

# పదవులు లేకున్న ప్రజాసేవ చేయడమే అదృష్టం

**- కరీంనగర్ మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** పదవులు లేకున్న ప్రజాసేవ చేయడమే అదృష్టంగా భావించాలని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో మండల వ్యాప్తంగా పదనికాలం ముగిసిన పంచాయతీ పాలకవర్గానికి నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాన్ని నమ్మకుండా చేసి కాంగ్రెస్ పార్టీ అబద్దాలు ప్రచారం చేసి ఓట్లు దండుకుందన్నారు. ఏ ప్రభుత్వ శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయో పిబ్రవరి చివరి వరకు ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆశయాలను తెలంగాణ ఉధ్యమనేత కేసీఆర్ అమలు చేశారన్నారు. రాజకీయ నాయకులకు పదవి విరమణ అనేది ఉండదన్నారు. అబ్దుల్ కలాం కలలుకన్న పీయుఆర్‌ఎ పధకాన్ని దేశంలోనే పూర్తి స్థాయిలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేశారన్నారు. ప్రజాస్వామ్యంలో పదవులు వస్తుంటాయి పోతుంటాయి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి శాశ్వతంగా ఉంటుందన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ప్రవేశపెట్టిన పీయుఆర్‌ఎ (ప్రొవైడింగ్ అర్బన్ అమెనిటీస్ ఇన్ రూరల్ ఏరియాస్) పధకాన్ని దేశంలోనే మొట్టమొదటి సారిగా పదేళ్ల పాలనలో తెలంగాణ ముఖ్యమంత్రి పూర్తి స్థాయిలో అమలు చేశారని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు గ్రామాలు అభివృద్ధి జరుగలేదని 2014 లో రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పదేళ్ల కాలంలో రాష్ట్రంలోని గ్రామాలను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం 1.61 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించిందన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగులకు జనవరి , పిబ్రవరి నెలల్లో సీఎం రేవంత్‌రెడ్డి జీతాలు వేశారో లేదో నిజం చెప్పాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 24 వరకు 2లక్షల



ప్రభుత్వ ఉద్యోగాలు నింపుతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని ఏ శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయో ప్రజలకు స్పష్టంచేయాలన్నారు. గత ప్రభుత్వ హయంలో 7వేల మంది స్టాప్ నర్సుల ఉద్యోగాలకు నోటీపికేషన్ ఇచ్చి పరీక్ష నిర్వహిస్తే, కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటుందని ఎద్దేవచేశారు. ప్రతీ గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసి, ప్రతీ ఏడాదికి కోట్లాది మొక్కలు నాటడం జరిగిందన్నారు. ప్రతీ గ్రామంలో డంపింగ్ యార్డు, స్మశానవాటికలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోగ ఆగయ్య, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు, నాయకులు లింగన్నగారి దయాకర్‌రావు, కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, అక్కపల్లి రాజనర్సింహరెడ్డ, హన్మంతరెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. పదవికాలం ముగిసిన సర్పంచ్‌లు, పంచాయతీ పాలకవర్గ సభ్యులకు ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును కలిసిన తేలుకుంట గ్రామస్థులు

**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండలం తేలకుంట గ్రామస్థులు ఆదివారం రోజున పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావును మార్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తేలుకుంట గ్రామంలోని శ్రీ నాగుల మల్లికార్జునస్వామి ఆలయానికి సంబంధించిన ప్రహరీ గోడ,నీళ్ళ మోటార్ అడుగగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే పూర్తి చేసిస్త అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు తమ్మడబోయిన ఐలేని యాదవ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొట్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గొట్టం హన్మంతరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తీగల కనుకయ్య, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి

**- జడ్పిటిసి నాగం కుమార్**



**చందుర్తి, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం రామారావుపల్లె గ్రామంలో బీరప్ప ఆలయం వద్ద సిడిపి నిధులు 1.50లక్షల రూపాయలతో వేసిన బోరు మోటార్‌ను ఆదివారంఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని అన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అడగగానే బోరు మోటార్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మ్యాకల గణేష్, సింగల్ విండో డైరెక్టర్లు అజయ్ రెడ్డి, నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది బీరయ్య, సంఘం నాయకులు తిరుపతి, మోహన్, ఎల్లయ్య తదితరులున్నారు.


## తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం కళాకారుల అవగాహన



**ముత్తారం, ప్రభాతవార్త:** తెలంగాణ సాంస్కృతిక సారథి జనగామ రాజనర్సు బృందం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను, ఆడ పిల్లలను పుట్ట నిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం అంటూ బేటీ బచావో బేటీ పడావోపై ముత్తారం మండల కేంద్రంలో ఆదివారం పాటల రూపంలో కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత పెడదారి పట్టకుండా సన్మార్గంలో నడవాలనితల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయాలని పాటల రూపంలో వివరించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలలో అమలవుతున్న రెండు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కళాకారులు ఈదునూరి పద్మ, కోండ్ర వెంకటేశ్వర్లు, ఇల్లందుల మల్లేష్, జిన్న రమ, సలేంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, కన్నూరి రేణుక, కట్కూరి శ్రీవల్లి, ప్రజలు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొన్న జువ్వాడి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో ఆదివారం మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఇట్టి జాతర ఉత్సవాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పుండ్ర శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఏలేటి మహిపాల్‌రెడ్డి, తిరుమల గంగాధర్, లింగం, తదితరులు పాల్గొన్నారు.



# వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ అడుగులు

- దేశంలో రాబోయేది, ఔరేక్ బార్ మోడీ సర్కార్
- దేశంలో అధికారంలోకి రాని కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు వేయడం దండగ
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం దేశాభివృద్ధి కోసం పదేళ్లుగా ఎంతో శ్రమించిందని, లక్ష్యంతో పని చేసిందని, వికసిత్ భారత్ సంకల్పంతో అడుగులు వేస్తుందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్చార్జి తరుణ్ చుగ్ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లో పార్లమెంట్ ప్రవాస్ యోజన సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల మోడీ ప్రభుత్వ ఆలోచన విధానాలు, దేశ అభివృద్ధి కోసం తీసుకుంటున్న నిర్ణయాలు ఎంతో సత్ఫలితానిచ్చాయన్నారు. ప్రధానంగా దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందని, త్వరలోనే ప్రపంచంలోనే భారతదేశాన్ని మూడవ స్థానానికి తీసుకెళ్లేలా ప్రణాళికతో ముందుకు కొనసాగుతుందన్నారు. బీజేపీ మోడీ ప్రభుత్వంపై దేశ ప్రజలంతా విశ్వాసంతో ఉన్నారని, అందుకే దేశంలో రాబోయేది ఔరేక్ బార్ మోడీ సర్కార్ అన్నారు. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పని అవుట్ అయిందని, దేశంలోని అనేక పార్టీలను కలుపుకొని ఏర్పాటైన ఇండియా కూటమి విచ్ఛిన్న స్థితిలో ఉందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కేసీఆర్ బిఆర్ఎస్ అవినీతి ప్రభుత్వం పోయి, కాంగ్రెస్ అవినీతి ప్రభుత్వం రావడం బాధాకరమన్నారు. తెలంగాణ సంపదను నాడు బీఆర్ఎస్ దోచుకుంటే, నేడు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ దోచుకునే పనిలో ఉందన్నారు. ఏకంగా జాతీయ కాంగ్రెస్‌కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫండింగ్ చేసే స్థితిలో ఉందని, రాహుల్ యాత్ర కోసం టీఎస్ రిజిస్ట్రేషన్ పేరిట కోట్ల విలువ చేసే లగ్జరీ బస్సును ఏరాపటు చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి మన సంస్కృతి సాంప్రదాయాలు నచ్చవని, దేశ ప్రజల ఆలోచనలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిర్ణయాలు ఉంటాయన్నారు. అందుకే పార్టీ ఎంపీ సురేష్ దేశ విభజన వ్యాఖ్యలు చేశారని, ఆయన వ్యాఖ్యలు దుర్మార్గమని మండిపడ్డారు. దేశంలో అధికారంలోకి రాని, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు వేయడం దండుగని ఆయన అభిప్రాయపడ్డారు. జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారతీయ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ పార్లమెంటు ప్రబారి మీసాల చంద్రయ్య, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్‌రావు, కాంటెస్టెడ్ అసెంబ్లీ అభ్యర్థులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, చెన్నమనేని వికాస్ రావు, రాష్ట్ర నాయకులు గంద్ర నళిని, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## గావ్ ఛలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ జాతీయ శాఖ పిలుపు మేరకు సోమవారం నుండి ప్రారంభమవుతున్న గావ్ ఛలో అభియాన్(పల్లెకు పోదాం) కార్యక్రమాన్ని బీజేపీ శ్రేణులు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదేళ్లలో బీజేపీ మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రజా సంక్షేమం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడానికి బీజేపీ జాతీయ నాయకత్వం గావ్ ఛలో అభియాన్ కార్యక్రమం చేపట్టిందన్నారు. జిల్లాలోని బీజేపీ జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, పార్టీ అనుబంధ మోర్చా బాధ్యులందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని ప్రోగ్రాంను విజయవంతం చేయాలన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెటు సభ్యులు హుజురాబాద్ నియోజకవర్గంలో గావ్ ఛలో కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. బీజేపీ బాధ్యులు తమకు కేటాయించిన గ్రామాలకు సోమవారం తరలివెళ్లాలని సూచించారు. బీజేపీ మోడీ ప్రభుత్వ పాలన, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పల్లెల్లోని ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి గావ్ ఛలో అభియాన్ కార్యక్రమాన్ని జాతీయ నాయకత్వం చేపట్టిందన్నారు.

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను ఘనంగా సన్మానించిన ఆర్.ఎంపి,పిఎంపిల సంఘం





**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం( ఆర్.ఎంపి,పి.ఎం.పిల) సంఘం భవనంలో ఆదివారం ఆర్ .ఎం.పి.,పిఎంపిల సంఘం ఆద్వర్యంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు ప్రత్యేక సన్మాన సభను ఏర్పాటు చేశారు.ఎమ్మెల్యేగా విజయం సాదించి మొదటి సారిగా వచ్చిన సందర్బంగా ఘన స్వాగతం పలికారు.ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను శాలువతో సన్మానించి,వారికి జ్ఞాపికను అందజేశారు.అనంతరం ఆర్.ఎం.పి.పి.ఎం.పి సంఘం ఆద్వర్యంలో పలు సమస్యలు,సంఘం అభివృద్ధి కోసం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామాల్లో ఆర్.ఎం.పి,పి.ఎం.పి డాక్టర్లు చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు.గ్రామాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రాథమికంగా వైద్యసేవలు అందించి ప్రాణాపాయం నుండి ప్రజలను కాపాడుతున్నారని పేర్కొన్నారు.గ్రామాల్లో వ్యాధులు,ప్రమాదాలకు గురైన వెంటనే ప్రాథమికంగా వైద్యసేవలు అందించి ,వ్యాధి తీవ్రతను బట్టి సంబందిత ప్రత్యేక వైద్యనిపుణులు ,ప్రైయివేట్ హాస్పిటల్స్‌కు పంపించి రోగులను ప్రాణాపాయం నుంచి కాపాడడం చాలా గొప్ప సేవ అన్నారు.వైద్యరంగంలో ఆర్.ఎం.పి పి.ఎం.పి.లు చేస్తున్న సేవ వైద్య రంగానికి గర్వకారణం అన్నారు.వైద్యుల సమస్యలపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంఘం అబివృద్ధికి తన వంతు సహాకారం అందజేస్తానని హామీ యిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ .ఎం.పి.పి.ఎం.పి.ల సంఘం అద్యక్షులు కళ్ళెం రాజేశ్వర్ రెడ్డి,ప్రదాన కార్యదర్శి పి.శ్రీనివాస్ యాదవ్,కోశాదికారి .సి.హెచ్ .రవి,సంఘం వ్యవస్ధాపక అద్యక్షులు జిల్లా కోశాదికారీ కాసం రవిందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఏ.సత్తయ్య,గౌరవ అద్యక్షులు కే.స్వామీ,ఉపాద్యక్షులు.టీ.రాజమౌళి,బి.లక్ష్మణ్,జిల్లా సంఘం ఎగ్జిక్యూటీవ్ మెంబర్ పి.రాజీరెడ్డి,సంయుక్త కార్యదర్శులు అజయ్,తిరుపతి,నిర్వహాణ కార్యదర్శులు శంకర్,సంపత,ప్రధాన సలహాదారులుసబీర్,ఎస్ జనార్ధన్, కార్యవర్గ సభ్యులు బాలరాజు, నరసింహారెడ్డి, అనిల్‌కుమార్, వెంకటస్వామీ, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గన్నారు.

## జాతీయస్థాయి నంది పురస్కారం అందుకున్న రూపం ఆర్టిస్ట్



**ఎలిగేడు,ప్రభావార్త :** ఎలిగేడు మండలం కేంద్రానికి చెందిన చెల్లేజు శ్రీనివాసబాబు రూపం ఆర్టిస్ట్ యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ విశ్వకర్మ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హన్మకొండలోని టిఎన్జీవో భవన్లో జరిగిన ముగింపు ఉత్సవాల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చేతుల మీదుగా జాతీయస్థాయి నంది పురస్కారాన్ని అందుకున్నారు. శ్రీనివాసును శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు పోలోజు భాస్కరాచార్యులు, వలబోజు మోహన్‌రావును పురస్కారోత్సవాలు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలను జయపద్రం చేయండి

**కమలాపూర్, ప్రభాత వార్త:** టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలను జయపద్రం చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ హన్మకొండ జిల్లా శాఖ అధ్యక్షులు ముత్యాల రఘుపతి అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో రాష్ట్ర మహాసభల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఫిబ్రవరి 11, 12 తేదిలలో ఖమ్మం జిల్లాలో నిర్వహించే రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిధిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, విశిష్ట అతిధులుగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనుసూయ సీతక్క హాజరవుతున్నారని అన్నారు. ఈ సన్నాహక సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బానోతు సేవా నాయక్, ప్రధాన కార్యదర్శి గువ్వాడి జగపతి రావు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్ష్మయ్యలతో పాటు హాజరయ్యారు.





## ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా 2కె రన్

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ పట్టణంలో యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ డేను పురస్కరించుకొని యువకులతో 2కె రన్ నిర్వహించారు. ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు కరుణ ఆసుపత్రి డాక్టర్ రమణా రావు జెండా ఊపి 2కె రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ రోజుగా గుర్తిస్తారని, ప్రతీ ఒక్కరూ క్యాన్సర్ మీద అవగాహన కలిగి ఉండాలని, ముందుగా గుర్తించి చికిత్స తీసుకోవడం వల్ల క్యాన్సర్ బారీన పడకుండా ఉండొచ్చని తెలిపారు. కార్యక్రమంలో యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేకర్ గౌడ్, మార్నింగ్ క్రికెట్ క్లబ్ సభ్యులు బైరి సతీష్, శ్రీను, అజయ్, మధు, రాజు, చందు, శివ, యువ ఫౌండేషన్ అభ్యర్థులు వినయ్, సంతోష్ తదితరులున్నారు.



# అమ్ముడు పోయే చరిత్ర బిఆర్ఎస్ పార్టీది

**- కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్తాం.. ఒడితల ప్రణవ్**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో నయాపైసకు అమ్ముడుపోయే చరిత్ర.. బిఆర్ఎస్ పార్టీకి ఉందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, మాట తప్పడం.. మడమ తిప్పడం కాంగ్రెస్ పార్టీ చరిత్రలో లేదని, 10లక్షలు తీసుకుని, పార్టీ మారే నీచసంస్కృతి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లకు, మాకు లేదని, వారి చరిత్ర మాకు అంటకట్టడం వారి దిగజారిన తనమని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలో ఒడితల ప్రణవ్‌బాబు, పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డిలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఒడితల ప్రణవ్‌బాబు బిఆర్ఎస్ పార్టీపై ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓడిపోతామన్న భయంతో టెక్నికల్ సమస్యను సాకుగా చూపి గట్టెక్కారని, మెజార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీపక్షానే ఉన్నారని ప్రణవ్‌బాబు స్పష్టం చేసారు. ప్రజాపాలన, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను రాష్ట్ర నలుమూలాలతో పాటు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ప్రజల చెంతకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ కల్పన విషయంలో ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా కట్టుబడి ఉనా న్నమన్నారు. నిన్న గాక మొన్ననే నర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగ నియమాక పత్రాలు ఇచ్చిన విషయాన్ని ప్రణవ్‌బాబు గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు ఉంటాయని రానున్న ఎంపి, సర్పంచ్, ఎంపిటిసి ఎన్నికలలో అర్హులైన నేతలకు సమూచిత స్థానం కల్పిస్తామని అన్ని వర్గాల కార్యకర్తలను కలుపుకుని ముందుకు సాగాలని ప్రణవ్‌బాబు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు హితబోధ చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో సమక్క-సారక్క జాతర వస్తున్నదని, హుజురాబాద్ నియోజకవర్గంలో 11నుండి 14 సమక్క జాతర ప్రదేశాలు ఉన్నాయని, దానికి సంబంధించిన చైర్మన్లను ఎన్నుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. వైద్యం, రవాణా, మంచినీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. దళితబంధు పథకంలో ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలను వచ్చేలా కృషి చేస్తామన్నారు. కొద్ది రోజుల క్రితం ప్రజాపాలన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు అందజేసే విధంగా కృషి చేస్తామన్నారు. చెక్ డ్యాంల మరమ్మత్తుల విషయంలో వాటిని రిపేర్ చేయడానికి అవసరమయ్యే ఖర్చులను ప్రభుత్వ యంత్రాంగం లెక్కలు వేస్తుందన్నారు. కమలాపూర్ మండలంలో సాగునీరు రావడానికి కృషి చేస్తున్నామని ప్రణవ్‌బాబు రైతులకు హామీ ఇచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతున్నదని, అటు కేంద్రంలోను, ఇటు రాష్ట్రంలోను ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ప్రణవ్‌బాబు విలేకరుల సమావేశంలో స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకె రమేష్, కసుబోజుల వెంకన్న, పొనగంటి మల్లయ్య, ఎర్రం సంతోష్‌రెడ్డి, పూదరి రేణుక శివకుమార్, గూడెపు సారంగపాణి, మొలుగూరి సదయ్య, రవి, ప్రణయ్, యండి సలీం, పోతుల శ్రీనివాస్, పాతకాల అనిల్‌తో పాటు ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన 13మంది కౌన్సిలర్లు, నాయకులు పలువురు పాల్గొన్నారు.

## అన్ని నియోజకవర్గాల కంటే లక్షకు పైగా ఓట్లు తీసుకురావాలి.. వొడితల ప్రణవ్



**కమలాపూర్, ప్రభాత వార్త:** అన్ని నియోజకవర్గాల కంటే లక్షకు పైగా ఓట్లు తీసుకురావాలని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. కమలాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రణవ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేసి ఎన్నికల్లో నియోజకవర్గంలో లక్ష ఓట్లకు పైగా ఓట్లు వేసేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన పార్టీ కార్యకర్తలను కోరారు. పార్టీ కార్యకర్తలందరూ ఒక్కతాటిపై నడిచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ అభివృద్ధితో పాటు గ్రామాల్లోని సమస్యలు, అభివృద్ధి పనులు పార్టీలకతీతంగా పరిష్కరించుకునేందుకు తన సహకారం తీసుకోవాలని కాంగ్రెస్‌కార్యకర్తలను కోరారు. అందరికి అండగా నేను, కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఎవరు అధైర్యపడవద్దని, కార్యకర్తలకు మనో ధైర్యాన్ని కల్పించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ లో అన్ని నియోజకవర్గాల కంటే హుజురాబాద్ నియోజకవర్గం లో మెజార్టీ తీసుకురావాలని, కార్యకర్తలు గడపగడపకు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రచారాలు చేయాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. పార్టీలకు అతీతంగా నిరుపేదలు లబ్ధి పొందే విధంగా కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల జోలికి ఎవరు వచ్చిన ఊరుకునేది లేదని, పార్టీ కార్యకర్తలకు అందరికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీది.. ప్రజల ప్రభుత్వం.. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్

**వీణవంక, ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీది ప్రజల ప్రభుత్వమని, గ్రామాల అభివృద్ధి నా బాధ్యతని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం వీణవంక మండలంలోని చల్లూరు ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని చల్లూరు, నర్సింహులపల్లి, మల్లారెడ్డిపల్లి గ్రామాల నుండి టిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి మాజీ సర్పంచ్ క్యాదాసి రాజమల్లయ్య, అలుగువెల్లి కోమల్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యక్షుడు ఏలే మధుసూదన్ తో పాటు వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రాగా ప్రణవ్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేపు మన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలంటే మండలంలో పార్టీ పూర్తి స్థాయిలో బలంగా చేసుకొంటే రేపు జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు విభేదాలు విడనాడి పోటీలో ఉన్న అభ్యర్థిని అధిక మెజార్టీని చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిపిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, నియోజకవర్గ నేత కొమ్మిడి రాకేష్ రెడ్డి, సీనియర్ నాయకుడు సాహెబ్ హుస్సేన్, మాజీ డైరెక్టర్ కొండాల్ రెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు వీరయ్య, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు సునీల్, మండల నేతలు నంది సమ్మిరెడ్డి, నల్లగోని వీరయ్య, మధుకర్ రెడ్డి, రాసపల్లి సంపత్, గొట్టే రాజయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీ శివాలయ ధ్వజ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం చల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మహాగణపతి, పార్వతి సమేత మహా లింగేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవం, శివాలయ ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవం ఈనెల 16 నుండి 19 వరకు నిర్వహించే ఆహ్వాన పత్రిక ను ఆలయ చైర్మన్ వాల శైలజా బాలకిషన్ రావుతో పాటు మాజీ విండో చైర్మన్ పెద్ది మల్లారెడ్డి, ఆదిరెడ్డి, పొదిల రమేష్, నారాయణ, కుమార్, శ్రీను తో పాటు గ్రామస్థులు ఆవిష్కరించారు.

## ఉప్పల్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జీని వెంటనే పూర్తి చేయాలి

**- జేడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి**



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జీ పనులను వెంటనే పూర్తి చేయాలని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు. ఆదివారం ఉప్పల్ ఫ్లైఓబర్ బ్రిడ్జిని వాసు వడ్లూరి సందర్శించి మాట్లాడుతూ ఏళ్ళు గడుస్తున్నా నేటి వరకు ఉప్పల్ రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జీ నిర్మాణం నత్తనడకన సాగుతుందని ఈ బ్రిడ్జిని పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని ఈ ప్రాంత పార్లమెంట్ సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గం మాజీ, తాజీ శాసనసభ్యులు పట్టించుకున్న దాఖలాలు లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జీ నిర్మాణం పూర్తికాకపోవడం వల్ల ఈ ప్రాంతం నుంచి రోడ్డు మార్గాన రాకపోకలు సాగిస్తున్న దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రైల్వే గేటు పడిన ప్రతిసారి గంటలు గంటలు వేచి ఉండవలసిన పరిస్థితి ప్రయాణికులకు ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ వహించి ఫ్లైఓవర్ బ్రిడ్జిని పూర్తి చేసి ప్రయాణికుల రాకపోకల అంతరాలను తొలగించాలని ప్రజల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి, చింతకింద బాలకృష్ణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్యతో పాటు సంస్కారం అవసరం.. ప్రొఫెసర్ రవికాంత్

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే చదువుతో పాటు సంస్కారం కూడా అవసరమని తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను గౌరవించాలని, అలాగే జీవన నైపుణ్యాలను పెంచుకోవాలని ప్రొఫెసర్ రవికాంత్ అన్నారు. ఆదివారం స్థానిక పివిఆర్ గార్డెన్స్‌లో జరిగిన పదవ తరగతి విద్యార్థులకు ట్రస్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు ప్రధాన వక్తగా పాల్గొన్నారు. జమ్మికుంట మండల ట్రస్మా అధ్యక్షులు డా. పుల్లూరి సంపత్ రావు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా హజరైన వక్తలు మాట్లాడుతూ పిల్లలు భారతీయ సంస్కృతిని సాంప్రదాయాలను అవలంభిస్తూ ఆధునిక జీవన నైపుణ్యాలను పెంచుకోవాలని ట్రస్మా రాష్ట్ర సలహాదారు యాదగిరి శేఖర్ రావు అన్నారు. కరీంనగర్ లోని రేసోనన్స్ జూనియర్ కాలేజీ చైర్మన్ అంజిరెడ్డి విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోరెం సంజీవ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మండల విధ్యాధికారి విడపు శ్రీనివాస్, జమ్మికుంట పాఠశాలల కరస్పాండెంట్ అవిర్నేని సుధాకర్ రావు, బెన్ని, రఘుపతి రెడ్డి, రమణా రెడ్డి, కృష్ణారెడ్డి, సునీల్ తదితరు లు పాల్గొన్నారు.



## ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు చేరాలి

### మోటివేషనల్ స్పీకర్ ఎర్ర ప్రవీణ్ కుమార్

### - పదోవతరగతితో మంచి జిపిఎ సాధించాలి




సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :
ఇష్టంతో కష్టపడి పదోతరగతితో మంచి జిపిఎ సాధించాలని మోటివేషన్ స్పీకర్ ఎర్ర ప్రవీణ్ కుమార్ అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ నెహ్రూనగర్‌లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మంచి ఫలితాలు సాదించాలని పాఠశాలల అధ్వర్యంలో మోటివేషన్ ఎర్ర ప్రవీణ్ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ తల్లి దండ్రుల ప్రోత్సాహముతో ఉపాధ్యాయిల మార్గ నిర్దేశనములో లక్ష్య సాధన వైపు సత్ప్రవర్తనతో కూడిన జీవిత ప్రయాణం సాగించాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. భవిషత్తులో మీరు చేసుకున్న లక్ష్యాన్ని చూసి గర్వపడేలా మీకృషి ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు ఉద్బోదించారు. పరీక్షలు అంటే ఎలాంటి భయం భయాందోళనకు ఒత్తిడిలోను కావద్దని విద్యార్థులను దిశ నిర్దేశం చేశారు. మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలని తగినంత నిద్ర సరైన సమాయనికి ఆహారం తీసుకోవాలని అన్నారు. క్రికెట్‌లో ఒక ఆటగాడు సెంచరీ పూర్తి చేయాలంటే ప్రతి బాల్‌పై దృష్టి కేంద్రీకరించి ఆడినట్లుగనే ,పదవతరగతిలో మంచి జిపిఎ సాదించాలంటే విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో అంశాలను అవగాహన కల్పించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిలు రోమాల లచ్చయ్య, గన్నమనేని శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు చేయూత



గంగాధర,ప్రభాతవార్త.
గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామానికి చెందిన పంజాల ఆంజనేయులు గ్రామంలోని పేద కుటుంబాలకు చేయూత నిస్తూ ఆదుకుంటున్నాడు. గ్రామంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి తన వంతుగా 50కెజీల బియ్యం ఇస్తు ప్రజల మన్నలను అందుకుంటున్నాడు. గ్రామంలో ఇటీవల వడ్లకొండ రాజేశంమరణించడంతో మృతుని కుటుంబానికి నిత్యావసర సరుకులలో బాగమైన బియ్యాన్ని అందించారు. గ్రామ శ్రేయస్సుకోరుతూ తనవంతు సహాయం అందిస్తున్నందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అక్రమంగా ఇసుక,మట్టి రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు:ఎస్ఐ



గంగాధర,ప్రభాతవార్త.
అనుమతులు లేకుండా ఇసుక,మట్టి తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గంగాధర ఎస్సై పుల్లా అభిలాష్ తెలిపారు. గంగాధర మండలంగర్శకుర్తి గ్రామ శివారులో శనివారం ట్రాక్టర్‌తో మట్టిని తరలిస్తున్నారనే సమాచారంతో జాన్‌డీర్ ట్రాక్టర్ టిఎస్02ఎఫ్‌బి8263 డ్రైవర్ మండేపల్లి విశ్వతేజపై కేసు నమోదు చేయగా కొండన్నపల్లి శివారులో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ టిఎస్ 02యుడి 6359 డ్రైవర్ కొల్లూరి శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇసుక,మట్టిని అనుమతులు లేకుండా అక్రమంగా తరలించడానికి పాల్పడితే ఎంతటి వారిపైన కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను సన్మానించిన ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు




తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.
వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు తంగళ్ళపల్లిలో ఘనంగా శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు ఎడమల శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సామల గణేష్, కోశాధికారి జూకంటి శంకర , సాంస్కృతిక కార్యదర్శి ముక్క శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య శివ ప్రసాద్, మాజీ ఎంపిటిసి లింగాల భూపతి, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మోర రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నగరం సత్యనారాయణ రెడ్డి, సామల వెంకటేశం,కోడం చందు తదితరులున్నారు.

## పంచాయతీ పాలక వర్గానికి ఆత్మీయ వీడ్కోలు



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.
తంగళ్ళపల్లి మండలం గోపాల రావు పల్లె గ్రామంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో గ్రామస్తులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ మేరకు సర్పంచ్ కూతురి పద్మ, ఉప సర్పంచ్ సతీష్ యాదవ్, వార్డు సభ్యులను గ్రామస్తులు శాలువాలతో ఘనంగా



సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పంచాయతీ పాలక వర్గం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంగాధర మహిపాల్, గోట్ల అయిలయ్య, దేవేందర్, శ్రీను, కిషన్, నరేష్, ప్రేమ్ కుమార్, ప్రశాంత్, రాజు, బాల్రెడ్డి, రాజిరెడ్డి తదితరులున్నారు.

## కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలి



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.
తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయం కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ముదిరాజ్ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త



## పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సన్మానం



చందుర్తి, ప్రభాతవార్త.
రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టులో పోక్సో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకమైన పెంట శ్రీనివాస్‌నుఎ బాల్య మిత్రులు ఆదివారం చందుర్తి ప్రభుత్వ పాఠశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తన బాల్య మిత్రులు తనకు సన్మానం చేయడం అభినందనీయమని అన్నారు. వృత్తిలో భాగంగా ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భిస్తున్నానని అన్నారు. ప్రజల సమస్యల కోసం తనవంతుగా ఎప్పటికప్పుడు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడికాల అంజయ్య, మరాఠీ దామోదర్, ఉప్పుల మహేష్, అంజిబాబు, అజిత్ పాషా, పోతరాజు రవి, ఎడ్ల వెంకటేశం, కట్ట రాములు, కత్తి రాజు గౌడ్, రవితేజ, మేడిశెట్టి ప్రభాకర్ పాల్గొన్నారు.

## పోతారం పాలక వర్గానికి సన్మానం



ముత్తారం, ప్రభాతవార్త.
పదవీ కాలం పూర్తి చేసుకున్న ముత్తారం మండలం పోతారం గ్రామ పంచాయతీ పాలక వర్గానికి ముత్తారం జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, ఉప సర్పంచ్ తూడూరి నరేందర్, వార్డు సభ్యులు సిరాపు రాధ, దుమాల అనూష శ్రావణ్, బండ కోమలత రమేష్, గుజ్జుల రాకేష్, బత్తుల కుమార్, కో ఆప్షన్ సభ్యులు కోటగిరి కైలాసంలకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిటిసి బియ్యాని శ్యామల సదానందం, మాజీ సర్పంచ్ చెలుకల తిరుమల సుకుమార్, గడ్డం మారుతి, ఊట్ల సారయ్య, బండ ఓదెలు, చింతల సుదర్శన్ గ్రామస్తులు ఉన్నారు.

## సమాజంలో విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదుగాలి

### కళాశాల మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాతవార్త.
విద్యతోనే సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడుతారని,విద్యతోనే అభివృద్ధి సాధ్యమని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు.గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం కళాశాల విద్యార్థులకు అల్పాహారం కోసం 30 వేలు అందించారు. భవిష్యత్తులో కళాశాల మౌలిక సదుపాయాలకోసం కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్ళాలని సూచించారు. ఇంటర్ విద్య విద్యార్థికి చాల కీలకమైనదని కష్టపడి ఇష్టంతో చదువాలని అన్నారు. కళాశాల సిబ్బంది స్వంత ఖర్చులతో అల్పహారాన్ని అందించిన విషయం తెలుసుకొని మాటకు కట్టుబడి దాతగా వ్యవహరిస్తానని అన్నారు.అల్పాహారానికి సహయం అందించిన ఎమ్మెల్యేకు కళాశాల ప్రిన్సిపాల్,సిబ్బంది,విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# పశువుల అంగట్లో అంత దోపిడీ

**-నియమ నిబంధనాలకు తూట్లు**
**-సంబంధిత అధికారుల కను సైగలో అమ్మకాలు కొనుగోలు**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:
ఎల్కతుర్తి మండల కేంద్రంలో గత 15 సంవత్సరాల నుండి పశువుల సంత వేలం పాట పాడి సదరు వ్యక్తుల వద్ద నుండి రూ.10 నుండి 15 లక్షల వరకు గ్రామపంచాయతీకి అదాయము సమకురేది. రాను రాను నేడు పశువుల సంత దివాలా తియ్యగా పాట పాడిన వారిది అడిందే అటా పాడిందే పాట, పాటలో గెలుపొందిన వారు డబ్బును చెల్లించక ఆ యొక్క డబ్బు విడుతల వారీగా గ్రామపంచాయతీ కట్టి అభివృద్ధి కోసం వాడుతుంటారు. పశువుల సంత సంవత్సరం ఒకసారి మార్చి, ఏప్రిల్ మాసంలో ముందు డిడి రూపంలో గ్రామపంచాయతీ చెల్లించి, వేలం పాటలో పాల్గొంటారు. కానీ గ్రామ పంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ రాజ్ డిపిఆర్ఓ ఆదేశాలను అనుసరిస్తూ నడుసుకోవాలి, కానీ పశువుల వేలం పాడింది ఒకరు కాగా పశువుల సంతలో వేరే వాళ్ళు వసూళ్లు చేస్తూ గొర్రె, మేకకు రూ.100 తీసుకోవాలని నిబం ధనాలు ఉండగా, కానీ సదర్ వ్యక్తులు ఒక్క గొర్రెకు రూ.200, రూ.250 వరకు కమిషన్లు తిసుకొనగా కొనే వారు అమ్మే వారు లబో దిబో అని వారి వద్ద నుండి అందినకాడికి దోసుకుంట్టున్నారని వారు తెలిపారు. అంగట్లో పశువులకు నీటి సౌకర్య ముతో పాటు సంతకు వచ్చినవారికి టెంటు, మంచి నీటి సౌకర్యంతో పాటు మొద లైనవి కల్పించాలని డిమాండ్ గ్రామపంచాయతీ టెండర్ ప్రక్రియలో ఉండాగ వాటిని సదరు వ్యక్తులు లెక్కచేయకుండా విచ్చలవిడిగా వ్యాపా రం చేస్తూ అమ్మకం దారులు, కొనుగోలు దారులు దగ్గర నుండి అందిన కాడికి దోచు కుంటూ ఉండగా పంచాయతీ అధికారులు డిపిఆర్ఓ, జిల్లా అధికారులు చూసి చూడ నట్టుగా వదలడంపై ప్రజలు మండి పడుతున్నారు. స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శులు పశువుల సంతను సందర్శించి, నియామ నిబంధనాలను పాటించని వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# పార్కింగ్ లేదాయె... రోడ్డు వారగా నిలుపుడాయె...!

**-వాహనదారుల అవస్థలు**
**-వ్యాపారులకు హెచ్చరికలు**
**-మరి తోపుడు బండ్ల మాటేమిటి?**

పరకాల-ప్రభాతవార్త:
పరకా లలో ప్రధాన కూడళ్ల ప్రాంతాలలో పార్కింగ్ స్థలాలు లేవు.దాంతో వాహనదారులు రోడ్డు ప్రక్కన వాహనాలు నిలుపుతున్నారు.ఈ క్రమంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పురపాలక సంఘం తమ దుకాణాల ముందు ఉన్న రేకుల షుడ్లు,పందిర్లను తొలగించుకోవాలని వ్యాపా రులకు హెచ్చరికలు చేయడం గమనార్హం. ఇదితా ఉంటే పరకాల- హన్మకొండ- హుజు రాబాద్- అంబాల రహదారులో రోడ్డుకు ఇరువైపులా తోపుడు బండ్లు పెట్టుకొని వ్యాపారుల పాలిట ఆటంకంగా మారిపోయారు.ఆ వ్యాపారుల వద్దకు వచ్చే వారు రోడ్డు వారగా వాహనాలు నిలుపాల్సిన దుస్థితి నెలకొంది.దుకాణాల ముంతు అక్రమంగా పెట్టుకుంటున్న తోపుడు బండ్లను వాహనదారులు ఆయా వ్యాపారుల వద్దకు వెళ్లే అవకాశం ఉంటుంది.అయినా దీనిని పరిగణలోకి తీసుకొకుండా ఏకంగా వ్యాపారులే రోడ్డు ప్రమాదాలకు కారకులు అవుతున్నట్లుగా పురపాలక సంఘం కమిషనర్ హెచ్చరికలు చేయ డంతో వ్యాపారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. పుండు ఒకచోట ఉంటే మందు వేరే చోట రాసి నట్లు అన్న చందంగా కమిషనర్ హెచ్చరికలు పలు వురు వ్యాపారులుపై విధంగా విమర్శి స్తున్నారు.

**పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలి...!**

పరకాల పురపాలక సంఘం పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద పార్కింగ్ స్థలాలు ఏర్పాటు



చేయాలని వాహనదారులు డిమండ్ చేస్తున్నారు. ఒకవైపు పోలిసులు రోడ్డు పక్క నిలిపిన వాహ నాల ఫోటోలు తీసి చలానులు పంపి స్తున్నారు. వహానల తనిఖీల పేరుతో గంటల తరబడి అడ్డుకుంటు న్నారు.ముందుగా అసలు సమ స్యకు పరిష్కారం ఎక్కడా అని సరి దిద్దా ల్సిన అవసరం ఎంతయినా ఉందని పలువురు చెబుతున్నారు.

# సర్పంచ్‌ల రక్తాన్ని గత ప్రభుత్వం పీల్చుకతింది

**-గత ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేయలేదు**
**-కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు సర్పంచ్‌లు అండగా నిలిచారు**
**-సర్పంచ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త
గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్‌ల రక్తాన్ని పీల్చుకతిని వారి శ్రమను దోపిడి చేశారని మహబూ బాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు. రాష్ట్రంలో సర్పంచ్‌ల ఐదేళ్ల పదవికాలం ముగిసినందున నియోజకవర్గంలోని ఆయా గ్రామాల 28మంది సర్పంచ్‌లను జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డితో కలసి ఆదివారం శాలువాలతో సన్మానించి మెమో ంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హంగుఅర్భాటాలతో నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి ఆ గ్రామాలకు కనీస నిధులు కూడా మంజూరు చేయలేదని ఆరో పించారు. సర్పంచ్‌ల తమ సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేశారని ఈ సందర్భంగా వారిని అభినందించారు. కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్న సమయంలో సర్పంచ్‌లు అండగా నిలిచి పార్టీ బలోపేతానికి ఎంతో కృషిచేశారని వారికి పార్టీ ఎప్పుడు రుణపడి ఉంటుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా వాటన్నింటిని లెక్క చేయకుండా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెవడానికి ఆహర్ని శలు కృషి చేశారని కొనియాడారు. అదే విధంగా నియోజక వర్గంలో నా గెలుపులో కీలకపాత్ర పోషించి పార్టీని విజయతీరాలకు చేర్చారని అన్నారు. ఇప్పుడు గ్రామాల్లో మీరు పదవి విరమణ చేసినప్పటికీ మీ సేవాలు గ్రామా లకు అవసరం ఉన్నాయని అన్నారు. వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలతో మమేకమైన నాయకున్ని మీ సూచన మేరకే సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించడం జరుగు తుందన్నారు. జిల్లాలో 90శాతం సర్పంచ్‌ల సీట్లను కాంగ్రెస్‌పార్టీ కైవసం చేసుకోవాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. గత ఐదు సంవత్సరాల పరిపాలనలో ఎలాంటి గుర్తింపు లేకున్నా ఈ సత్కారంతోనైనా వారికి ఒక గుర్తింపు లభిస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, చుక్కల ఉదయ్‌చందర్, మిట్టకంటి రాంరెడ్డి, వెన్నం లక్ష్మారెడ్డి, పోతురాజు, అల్లం నాగేశ్వ ర్‌రావు, దస్రునాయక్, సురేందర్‌గౌడ్, ప్రభాక ర్‌గౌడ్, ఘనపురం అంజయ్య, సత్య పాల్‌రెడ్డి, విజయలక్ష్మి, సత్యమనోరమ, ఆయా గ్రామాల సర్పంచ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం

చిల్పూర్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :
చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామ మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి వెంకటయ్య గౌడ్ ఆదివారం మరణించారు. ఈవిషయం తెలిసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంకటయ్యగౌడ్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ ఆనుభూతిని తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన వెన్నంటి ఉన్న వెంకటయ్య మరణం తీరని బాధను కలిగించిందని, ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో మామిడాల లింగారెడ్డి, ఎడవెల్లి కృష్ణారెడ్డి, ఇల్లందుల హరిబాబు, జగం యాదగిరి, మాలోతు రమేష్‌నాయక్, శ్యాంకుమార్‌రెడ్డి, పార్ట కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నేతకు సన్మానం

మహబూబాబాద్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ హామిలైన ఆరు గ్యారెంటి పథకాలను ప్రజలకు వివరించడంలో ప్రతిభ చూపినందున ఇటీవల హైద్రాబాద్‌లో టిపిసిసి ఇంచార్జ్ దిపాదాస్ మున్షి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి చరణ్‌కుమార్‌ను ఆదివారం పార్టీ కార్యాలయంలో జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటిలను గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించి పార్టీ గెలుపుకై కృషిచేశాడని కొనియాడారు. పార్టీలో చురుకుగా పనిచేసే వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. కాంగ్రెస్‌పార్టీని నమ్ముకొని ఉన్న ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య, జిల్లా అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, వార్డు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి ఎమ్మెల్యే పరామర్శ

కురవి,ఫిబ్రవరి4,ప్రభాతవార్త



మండ లంలోని రేకుల తండాలో ఇటీవల రోడ్డు ప్రమాధానికి గుర్తై గాయపడ్డ బానోత్ ప్రతాప్ నాయక్‌ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే రామ చంద్రు నాయక్ పరా మర్శి ంచారు. అధైర్య పడొద్దని ధైర్యంగా ఉండాలని భరోసా క ల్పి ం చా రు . కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు ఎస్ఆర్ఎస్ కాలువ బ్రిడ్జి పనులు, రాచంద్రాపురం నుండి తిర్లాపురం ధార్‌రోడ్డు, ఇతర రోడ్ల మీద చర్చించి వచ్చే బడ్జెట్‌లో మంజూరు అయ్యేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు లాలనాయక్, సీనియర్ నాయకులు లింగ్యనాయక్, నారాయణరాజేందర్‌కుమార్, కృష్ణరావు, బాలనాయక్, అంజయ్య, అవిర మోహన్‌రావు, వీరభద్రం, శ్రీనివాస్, తండావాసులు తదితరులు ఉన్నారు.

## సీడీపీఓ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి 17వ ర్యాంకు

**బానోతు అనూష ను అభినందించిన ఎస్టీయు జిల్లా ప్రధానకార్యదర్శి మధూసూదన్**

ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సిడిపిఓ ఫలి తాల్లో ములుగు మండలం పత్తిపల్లి గ్రామానికి చెందిన బానోతు అనూష (హాల్ టికెట్ నెం.2131400786) రాష్ట్ర స్థాయిలో 17 వ ర్యాంకు సాధించి ఉద్యోగం పొందింది. 10 వ తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ పత్తిపల్లి పాఠశాలలో విద్యను అభ్యసించిన అనూష ఉపాధ్యా యుల ప్రోత్సాహంతో లక్ష్యం సాధించారు. ఈ సందర్భంగా ఆమె గురువు స్టేట్ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధూసూదన్ ప్రత్యేకంగా అభి నందించారు.





వేములవాడ వార్త

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

క్రీడలు శరీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలో జడ్పిటిసి పుర్మాని మంజుల లింగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాళ్లపేట ప్రీమియర్ లీగ్‌ను ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని అన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులకు ఆది శ్రీనివాస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మంజుల లింగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, సర్పంచ్ పర్స రాములు, నాయకులు నాగుల సత్యనారాయణ, వైద్య శివప్రసాద్, సూర దేవరాజు, చొప్పదండి ప్రకాష్, కటకం రాజు, మునిగల రాజు, పరుశ రాములు, మోర రాజు, చోటు, చుక్క శేఖర్, కొత్త రవీందర్, మిరల శ్రీనివాస్ యాదవ్, సత్తు శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశం, సాయి ప్రసాద్, భరత్, ముక్క వాసు, హారిక రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





# అమృత కలశాల పంపిణీ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



సదాశయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీ, కేకే నగర్, సంతోష్ నగర్, కమాన్‌పూర్‌లలో అతి బీద కుటుంబ సభ్యులకు 16 వస్తువులతో కూడిన నిత్యావసర వస్తువులను 13 మంది పేదలకు అమృత కలశాల పేరిట ఆదివారం పంపిణీ చేశారు. ప్రతి నెల మొదటి ఆదివారం పేదలకు అందించడం జరుగుతుందని సదాశయ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు రమేష్ తెలిపారు. కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ లింగమూర్తి, సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సాన రామ కృష్ణా రెడ్డి, నరసింహాచారి, దేవరెడ్డి, రామ్ దొరైరెడ్డి, చందు, నరసింహ చారి, సీతారాం, యోగి సరస్వతి బుగ్గాజీ, పూర్ణ తదితరులున్నారు.

# మున్నూరు కాపుల అభివృద్ధికి ప్రభుత్వం తరుపున సహాయ, సహకారాలు అందిస్తాం- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

– ఘనంగా మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రం వార్షికోత్సవం

**వేములవాడ, ప్రభాతవార్త.**



మున్నూరు కాపుల అభివృద్ధికి ప్రభుత్వం తరుపున సహాయ, సహకారాలు అందిస్తామని, త్వరలోనే మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రం 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దశాబ్ది వేడుకలను ఘనంగా ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్, తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాజన్న భక్తులకు వసతితోపాటు నిత్యాన్నదానం చేస్తూ నేడు 11వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. 10 సంవత్సరాల క్రితం సినీ నటుడు చిరంజీవి చేతుల మీదుగా సత్ర భవనాన్ని గొప్పగా ప్రారంభించుకున్నామని గుర్తు చేశారు. మున్నూరు కాపులు వ్యవసాయం చేస్తూ దేశ, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో కూడా తమ పాత్ర నిర్వహిస్తున్నారని అన్నారు. మున్నూరు కాపులు ఏకం అయినప్పుడు మాత్రమే రాజ్యాధికారం సాధ్యమవుతుందని, రాబోయే ఎన్నికల్లో మనం అందరూ కలిసి కట్టుగా ఉంటూ రాజకీయంగా ముందుకు పోవాలని అన ఆనరు. రానున్న రోజుల్లో శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు నిత్యాన్న సత్రం ద్వారా కొనసాగుతూ అభివృద్ధి పథంలో కొనసాగాలని కోరారు.

# ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనాలి

**వేములవాడ, ప్రభాతవార్త.**



మహిళా హక్కులను కాలరాస్తున్న బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనాలని ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల పిలుపునిచ్చారు. వేములవాడ సిఐటియు కార్యాలయంలో జరిగిన అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) సమావేశంలో జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పుకోవడానికి ఏమి లేకపోవడంతో మతం పేరుతో, కులం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న బిజెపి విధానాల పట్ల ప్రజలు చైతన్యవంతులై ప్రజలు తగిన గుణ పాఠం చెప్పాలని, బిజెపి అనుసరిస్తు విధానాలకు వ్యతిరేకంగా జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జంగిలి శారద, నాగుల సుజాత, సిరిగిరి లక్ష్మి, కారంపురి సీత, మల్లవ్వ తదితరులున్నారు.

# ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తా

– పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



జిల్లాలోని ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్‌లో పెద్దపల్లి జిల్లా ఫొటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫొటో గ్రాఫర్ల మేళాకు ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో ఫొటో గ్రాఫర్ల సౌకర్యార్థం ఫొటో భవన నిర్మాణానికి కృషి చేస్తానని, 10లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఫొటో గ్రాఫర్ల సంక్షేమం, అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని నఅ ఆనరు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్ కుమార్, కోశాధికారి వనపర్తి శ్రీనివాస్, ఫొటో టెక్ టీం ఓం ప్రకాష్, జులూరి మధు, జిల్లా కార్యవర్గ సభ్యులు, 14 మండలాల అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారితోపాటు అధిక సంఖ్యలో ఫొటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

నాగారం, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త : ఈ నెల 7వ తేదీన తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని, తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లేట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రైతు రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ గాని అంబయ్యగౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు, అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, పార్టీ ప్రధాన కార్యదర్శి కేశగాని అంజయ్య, యారాల రామ్‌రెడ్డి, పొదిరి రమేష్, కూరం వెంకన్న, మంచినీళ్ల మహేందర్, అశోక్, నాగులమీరా, సుధాకర్, వేణుగోపాల్‌రెడ్డి, ప్రేమయ్య, అంజయ్య, వెంకన్న, యాదగిరి, వీరన్న, ఉపేందర్, పాల్గొన్నారు.

# మోడీ విధానాలు మార్చుకోకపోతే రాబోయే ఎన్నికల్లో గద్దె దించుతాం

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**


ప్రధాని మోడీ తన పరిపాలన విధానాలు మార్చుకోకపోతే రానున్న ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. కార్మిక, ఉద్యోగ సంఘాల జిల్లా సదస్సు పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం నిర్వహించారు. సదస్సులో పాల్గొని ఏఐటియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టియు, టిఎన్‌టియుసి, ఎఐఎఫ్‌టియు సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు కదారి సునీల్, ఎర్రవెల్లి ముత్యం రావు, రమేష్, కె.విశ్వనాథం, బి.అశోక్, తోకల రమేష్, కంది చంద్రయ్య, రాములు మాట్లాడారు. కార్మికులను యాజమాన్యాలకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ చేయరాదని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పే విధానం మానుకోవాలని హితవు పలికారు. ఈ సదస్సులో నాయకులు వేల్పుల కుమారస్వామి, జి.సత్యనారాయణ రెడ్డి, సతీష్, ఎస్.రవీందర్, బీమయ్య, ఎర్రవెల్లి ముత్యం రావు తదితరులున్నారు.



# గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ పాలకవర్గం కీలక పాత్ర

## నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు

## ఘనంగా మాజీ సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*
పదేళ్లలో గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ సర్పంచ్‌లు, పాలకవర్గం కీలక పాత్ర పోషించి గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకేళ్లారని నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు కొనియాడారు. ఆదివారం గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో మండల వ్యాప్తంగా పదవికాలం ముగిసిన సర్పంచ్‌లు, పంచాయతీ పాలకవర్గానికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచ్‌లు అందుబాటులో ఉండి, ప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంతో పాటు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, తాగునీరు అదితర ఎన్నో పనులు ప్రజలకు దగ్గరుండి సేవలందించారన్నారు. పదవికాలం ముగిసిందని అనుకోకుండా, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన పేరిట ఆరు గ్యారంటీలపై దరఖాస్తులు స్వీకరించిందని వాటిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరగా అమలు చేయాలన్నారు. సర్పంచ్‌ల పదవికాలం ముగిసి పరిపాలన పరంగా గ్రామాలు కుంటుపడే అవకాశాలున్నాయని త్వరగా ఎన్నికలు నిర్వహించాలని కోరారు. పదవికాలం ముగిసిందని అనుకోకుండా పదవీకాలం ముగిసిన ప్రతీ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవలందించాలని కోరారు. మండల వ్యాప్తంగా పదవికాలం ముగిసిన పంచాయతీ పాలకవర్గానికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 30 వేల రూపాయల సీసీ కెమెరాలు అందజేత

*జూలపల్లి,ప్రభాతవార్త :*
జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం రోజున ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లిఖార్జునస్వామి దేవాలయం నందు పెద్దాపూర్ గ్రామానికి చెందిన కొక్కుల శకుంతల శంకరయ్య కుమారులు కొక్కుల సురేష్,మహేష్‌లు సుమారు 30 వేల రూపాయల విలువగల సీసీ కెమెరాలు యాదవ సంఘం అధ్యక్షులు జెకె యాదవ్‌కు అందించడం జరిగింది. మేము అడిగిన వెంటనే స్పందించి దేవాలయానికి సీసీ కెమెరాలు వితరణ చేసిన కొక్కుల సురేష్,మహేష్ లకు యాదవ సంఘం తరపున సంఘ అధ్యక్షులు జె కె యాదవ్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు సందేవేని రాజయ్య, దాడి నాగరాజు,దాడి



నరేష్,గుడి పూజారి కొమ్మ మధునయ్య, అయిల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బాలకుమార స్వామి జాతర

*ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :*
ఆదివాసీ సాంప్రదాయ సంస్కృతిలో భాగంగా ప్రతి ఏటా సమ్మక్క సారలమ్మ జాతర అనంతరం ములుగు మండలంలోని అంకన్నగూడెం గ్రామంలో బాలగుముడు అలియాస్ బాల కుమార స్వామి జాతరను గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డా. అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం 2024 లో కూడా జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఆదివారం డా. అప్పయ్య అధ్యక్షతన గ్రామస్థులు సమావేశమయ్యారు. జాతరను విజయవంతం చేసేందుకు పూజారులు, వాటాదారులతో కలిసి నిర్వహించే తీరును సమావేశంలో ప్రముఖంగా చర్చించారు. అలాగే బాల కుమార స్వామి చరిత్రను పుస్తక రూపంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆదివాసీ సమాజానికి తెలియపరిచేందుకు శ్రీ మహిపతి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజికల్ ఇండిజినెస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారు పాల్గొని ఆదివాసీ ఇలవేల్పుల గురించి మరీ ముఖ్యంగా బాల కుమార స్వామి చరిత్ర వివరించడం జరిగింది. గ్రామ పెద్దల సమక్షంలో పూజారులు, వడ్డెలు కలిసి మార్చి 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు బాల కుమార స్వామి పండుగ



నిర్వహించేందుకు తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డెలు అల్లం సాంబయ్య, కక్రర బొడ్డె, యాప బుచ్చి రాములు, నిగమని కోటం బాలయ్య, శోభన్‌లు, కోటం సారయ్య, కోటం బాలయ్య, కొట్టం కన్నయ్య, కొట్టం సమ్మయ్య, మాజీ సర్పంచ్ నారాయణ, ఎంపీటీసీ సరస్వతి, కృష్ణయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తు బంగారంపై నిబంధనలు ఎత్తివేయాలి

## ప్రముఖ సామాజిక వేత్త డా. సుతారి సతీష్

*ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :*
మేడారం జాతరలో శ్రీ సమ్మక్క సారలమ్మ లకు భక్తులు సమర్పించే ఎత్తు బంగారం (బెల్లం) నిబం ధనలు ఎత్తివేయాలని ప్రముఖ సామాజిక వేత్త డా. సుతారి సతీష్ తెలిపారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర శ్రీ సమ్మక్క సారల మ్మ జాతరలో అత్యంత ప్రధా నమైనది ఎత్తు బంగారం అని, ఎదుం ^కోళ్ల సమ ర్పరణ, బంగారం సమర్పిం చకుండా ఏ భక్తుడు కూడా మేడారం జాతర పూర్తిచేసుకోలేదని ఆయన అన్నారు. అలాంటిది బెల్లం ఎ^క్కదారి పట్టకుండా కొను ౧ నుండి ఆధార్ కార్డు నకలు, ఫోన్ నెంబర్, ఇంటి చిరునామా తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులు ఆదేశించడం విడ్డూరంగా ఉందని ఆయన తెలిపారు. ఇలాంటి నిబంధనలతో భక్తులను జాతరకు దూరం చేయడమేనని ఆయన పేర్కొన్నారు. భక్తుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి వారి జీవితాలలో ఆటంకం కలిగించడమే అని, ప్రజలకు ఎలాంటి సమస్య ఉత్పన్నమైన ఎక్సైజ్ అధికారులు బాధ్యత వహిస్తారా అని ఆయన ప్రశ్నించారు. పనికిమాలిన ఆదేశాలు నిలిపివేసి, నిజంగా పక్కదారి పట్టె బెల్లం పై అట్టి వ్యక్తులపై నిఘా



పెట్టి చర్యలు తీసుకోవాలే గాని, సాధారణ భక్తులకు ఇబ్బంది కలిగించవద్దని సతీష్ తెలిపారు.




## లోకసభ ఎన్నికల యూత్ కాంగ్రెస్ మంథని ఇంఛార్జీగా నాగరాజు

*మంథని - ప్రభాతవార్త*



వచ్చే లోకసభ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని మంథని అసెంబ్లీ సెగె ్మంట్ యూత్ కాంగ్రెస్ ఇంఛార్జీగా మంథనికి చెందిన ఆర్ల నాగరాజును నియమిస్తూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి జిల్లా యూత్‌కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా పనిచేస్తున్న ఆర్ల నాగరాజు సేవలను గురి ్తంచిన అధిష్టానం మంత్రి శ్రీధర్‌బాబు, యువనాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు ఆశీస్సులతో లోకసభ ఎన్నికలకు మంథని అసెంబ్లీ సెగ్మెంట్‌కు యూత్‌కాంగ్రెస్ ఇంఛార్జీగా నియమించారు. ఈ సందర్బంగా నాగరాజు మాట్లాడుతూ కాం గ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ తను పార్టీకి చేసిన సేవలను గుర్తించి మంత్రి శ్రీధర్‌బాబు, యువనాయకుడు శ్రీనుబాబు ఆశీసు ్సలతో నియోజకవర్గం ఇంఛార్జీగా భాద్యతలు అప్పగించిన రాష్ట్ర అద్యక్షుడడు శివసేనరెడ్డికి మం త్రి శ్రీధర్‌బాబుకు, యువనాయకుడు శ్రీనుబాబుకు ఆయన కృతజ ్ఞతలు తెలిపారు. తనపైన ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి గెలుపుకోసం యూత్‌కాంగ్రెస్ పక్షాన కృషిచేస్తానని ఆయన తెలిపారు.

## మృతుడి కుటుంబానికి గ్రామస్థుల అండ

*ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :*
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం చక్రవర్తి పల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని ఆనం దపూర్ గ్రామంలో గ్రామస్థులు బాధిత కుటుం బానికి ఆర్థిక సహాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. గ్రామంలో ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన భూక్య సమ్మయ్య గత పది రోజుల క్రితం మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన సమ్మయ్య కుటుంబ సభ్యులు ఆర్థిక చేయూతనందించాలనే లక్ష్యంతో గ్రామస్తులు అంతా ఏకమయ్యారు. ప్రతి ఒక్కరు ఎవరికీ తోచినంతా వారు ఆర్థిక విరాళం అందించగా మొత్తం రూ. 21,500 లు జమయ్యాయి. ఈ మొత్తాన్ని మృతుడు సమ్మయ్య కుమారుడు సిద్దుకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులందరు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యం కోసం బెంచీల ఏర్పాటు

*పెద్దవంగర,ఫిబ్రవరి4,ప్రభాతవార్త*



మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన రావుల కమలమ్మ పెద్ద మనవడు రావుల కరుణాకర్ తన నానమ్మ జ్ఞాపకార్థం రూ.35విలువ చేసే 15బెంచీలను గ్రామంలోని బస్టాండ్ చౌరస్తా, మెయిన్‌రోడ్డు, ప్రాథమిక చికిత్స కేంద్రం, పలుచోట్ల ప్రజలు కూర్చొవడానికని సౌకర్యవంతంగా ఉంటుందని బెంచీలను ఏర్పాటు చేశారు. కరుణాకర్‌ను అభినందించి ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని గ్రామస్థులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం.డి ముక్తార్‌పాషా, రావుల వెంకటసోములు, ఎరుకల సమ్మయ్య, కన్నె సంతోష్, సతీష్, రావుల సతీష్, శ్రీనాథ్, ముక్కావుల సంతోష్, జిలుకర ప్రసాద్, సోమన్న, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల పవర్ కట్, పవర్‌లోకి స్పెషల్ ఆఫీసర్లు

**-గ్రామ సచివాలయలకు కొత్త స్పెషల్ ఆఫీసర్**
**-పెండింగ్ బిల్లులు రాక తలలు పట్టుకుంటున్న సర్పంచులు**



ప్రభాతవార్త, ఎల్కతుర్తి:
ఎల్కతుర్తి మండలంలోని సర్పంచుల పదవి కాలము ముగిసిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి మొదటి వారం నుండి కొత్త స్పెషల్ ఆఫీసర్‌లు బాధ్యత తీసుకోగ గ్రామపంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్‌ల సమక్షంలో పనులు చెయ్యాలి. ఇంతకుముందు చేసిన సర్పంచులు ప్రభుత్వం చేపట్టిన పనులు డంపింగ్ యాడ్, మరుగుదొడ్డు, స్మశాన వాటికలు, తెలంగాణ క్రీడా మైదానాలు, (టీకేఎం) రైతు వేదికలు, ఈజీఎస్, మిషన్ భగీరధ, అయా గ్రామాలలో చేపట్టిన పనులలో పోయిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనులు చేపట్టి నప్పటికీ చేసిన పనులకు బిల్లులు చెల్లించక గ్రామాల్లో ఉన్న సర్పంచులు తలలు పట్టు కుంటు న్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌లకు బిల్లు చేయక నూతనం ఏర్పడ్డ ప్రభుత్వం బిల్లులు చేయక ఎస్‌టీఓ ఆఫీస్‌ల చుట్టూ గ్రామ పంచా యతీల చుట్టూ తిరుగుతూ చెప్పులు అరిగిన ఫలితం లేక పోయిందని, జనవరి 31న వారి యొక్క పదవి కాలం ముగిసింది. వారి స్థానంలో స్పెషల్ ఆఫీసర్‌లుగా ఎంపీడీఓ, ఎంపీఓ, తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, ఏఈలు, డిఈ, జిల్లా అధికారులు, ఏవోలు, ఎడ్యుకేషన్ ఆఫీసర్‌లు, మొదలగు వారు గెజిటెడ్ హోదా కలిగిన వారికి స్పెషల్ ఆఫీసర్లుగా గ్రామ సచివాల యాలకు స్పెషల్ ఆఫీసర్లుగా గెజిటెడ్ హోదా కలిగిన వారిని ఏర్పాటు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చెయ్యగా మండల ంలో 19 గ్రామ పంచాయతీలకు రావాల్సి న మొత్తం దాదాపు రూ.5కోట్ల వరకు రావాల్సి ఉన్నా యని అనానరు. ఎంబి రికార్డ్ కానివి అయినవి అంచ నాల ప్రకారం 19 గ్రామ పంచాయ తీలకు సర్పం చులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్కతుర్తి గ్రామపంచాయతీకి ఈజీఎస్ జిపి నిధులతో పాటు దాదాపు రూ.26లక్షలు, దామెరకు రూ.20 లక్షలు, చింతల పల్లి మొత్తం పెండింగ్‌లో ఉన్నవి రూ.18లక్షలు, బావుపేట్ రూ.18లక్షలు, ఇందిరా నగర్ 13 లక్షలు, జగన్నాధ్ పూర్ దాదా పుగా రూ.10లక్షల, శాంతినగర్ ఈజీఎస్ జిపి ఎమ్మెల్యే నిధులు కలుపుకొని దాదాపు రూ.13 లక్షల అంచనా, ఆరేపల్లి ఈజీఎస్ జిపి కలుపుకొని రూ.7లక్షలు, వల్బాపూర్ సిసి రోడ్ నిర్మాణం పైపులైన్ కలుపుకొని రూ.13 లక్షలు, కోతుల నడుమ ఈజీఎస్ జిపి రూ.30లక్షలు, జిలుగుల రూ.3లక్షలు, సూరారం ఈజీఎస్ జిపి కాంపౌండ్ జనరల్ పండు స్మశాన వాటిక కలుపు కొని రూ.15లక్షలు, పెంచికలపేట్ ఈజీఎస్ జిపి బిల్డింగ్ ఇతర పనులు చేసినవి రూ.20 నుంచి 23 లక్షల వరకు, గోపాల్‌పూర్ రూ.2లక్షలు, కేశపూర్ ఈజీఎస్ రైతు వేదిక తెలంగాణ క్రీడా మైదానం వైకుంఠధామం మొదలు కలుపుకొని రూ.20లక్షల వరకు అంచనా వేయగా ఇవి రావాల్సి ఉండగా ఇతర పనులు చేసినప్పటికీ రెండేళ్ల అయిన ఇప్పటివరకు డబ్బులు రాలేదని, కొన్ని ఇంకుడు గుంతల బిల్లులు కూడా రాలేక ఎంబి రికార్డ్ చెయ్యక ఇబ్బందులు పాలు ఐనా మని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనరల్ ఫండ్ ఈజీఎస్ జిపికి సంబంధించిన అమౌంట్‌ను ఇప్పియ్యగలరని వారు ప్రతిక ముఖంగా తెలియజేస్తున్నారు.

# జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త-సుబేదారి:
యువ చైతన్య వెల్ఫేర్ సొసైటి స్వచ్చంధ సంస్థ ఆధ్వర్యంలో హన్మకొండ టిఎన్జీవోఎస్ భవన్‌లో జరిగిన జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ రంగాలలో సేవలందించి ప్రతిభ కనబరిచిన వ్యక్తులను సన్మానించి వారికి జాతీయ పురష్కారాలను అందించారు. అంతకముందు యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు రాజేందర్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పురస్కారాలు అందించడం మన సంప్రదాయాన్ని తెలియజేస్తుందని, పురస్కారాలు అందించడం ఆ రంగంలో కృషి చేసిన వారికి గుర్తింపు లభించడంతో పాటు ముందు తరాలవారికి ఆదర్శంగా నిలిచే అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాంటిది యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ ఏర్పాటు చేసి అద్భుతంగా నిర్వహిస్తున్న యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ




మరియు సభ్యులకు పత్ర్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య వెల్ఫేర్ స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ కార్యదర్శి బాణాల రాజు చారి, పాలోజు భాస్కర చార్యులు, పోలోజు రాజ్‌కుమార్, వంగాల శాంతి కృష్ణ ఆచార్య, పొడిశెట్టి విష్ణువర్ధన్, రంగిశెట్టి రమేష్, సుబ్బారెడ్డి, కన్నె రాజు, సంగ శ్రీధర్‌పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:
హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికలపై మహిళా కాంగ్రెస్ ఆద్వర్యంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలు హాజరయ్యారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, పర్కాల, భూపాలపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్‌డివిజన్ అధ్యక్షులు జిల్లా మహిళా నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెష్ పార్టీ అధ్యక్షులు నాయిని రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు, అహర్నిశులు కష్టపడి పనిచే యాలని, నియోజక వర్గాలలో బలాలు, బలహీ నతలను అంచనా వేసుకొని రాభోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు



సాధించే విధంగా నాయ కులు కృషి చేయాలని, బిఆర్ఎస్, బిజెపి ఎతు ్తగడలు తిప్పి కొట్టి ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపేలా నాయ కులు కార్య కర్తలు కృషి చేయా లన్నారు. ఈ కార్య క్రమంలో వరంగల్ పార్ల మెంట్ పరిధిలోని 7 నియోజకవర్గ మండల అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు ఎవ్వరూ మనోవేదన పడకండి

**ప్రజా సమస్యలపై సమిష్టిగా పోరాడుదాం**
**మీ సంక్షేమమే నా జీవిత లక్ష్యం**
**మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 23వ డివిజన్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పునాదిలాంటి వారని, ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత తనదని, బిఆర్ఎస్‌కు కార్యకర్తలు పట్టు కొమ్మలని, కార్యకర్తలు ఎవరూ కూడా మనోవేదన చెంద కుండా, ఓడిపోయామనే దిగులు చెందకుండా ధైర్యంగా ముం దుకు నడవా లన్నారు. పార్టీని నమ్ము కున్న కార్య కర్తలకు ఎల్లవేళలా ప్రతి



నిమిషం అందు బాటులో ఉంటామన్నారు. అంతేకాకుండా ఏ చిన్న ఆపద వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ, ఉద్యమ నేత నీలంరాజ్ కిశోర్, మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్, డైరెక్టర్ యెలుగం రవిరాజ్, కర్నాకంటి కుమార్, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు భహుమతులు అందజేత

నడికూడ,ప్రభాతవార్త:



హన్మకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆద్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి పరకాల ఏసిపి కిషోర్‌కుమార్ ముఖ్య అతిదిగా హాజర య్యారు. ఆయన చేతుల మీదుగా విజేతలకు షీల్ట్‌లు భహుకరించారు. ఇందులో భాగంగా మొదటి భహుమతి 20 వేల నగదు వంగపల్లి టీం పాడి వాసుదేవ రెడ్డికి, రెండవ భహుమతి 10 వేల నగదు గూడూరు టీం దూదిపాల విజయ పాల్ రెడ్డికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాడా తిరుపతి రెడ్డి, పరకాల ఎస్సై శివక్రిష్ణ, నడికూడ మండల అద్యక్షుడు బుర్ర దేవెదర్ గౌడ్, పరకాల మండల అద్యక్షుడు కట్కూరి దేవెందర్‌రెడ్డి, నాయకులు పర్నెం మల్లారెడ్డి, ఉప సర్పంచ్ అశోక్, టోర్నమెంట్ ఆర్గనైజర్ బొల్లారం అనిల్‌కుమార్, శనిగరపు మహిపాల్, శంకర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విన్నర్లకు భహుమతులు అందజేత



నడికూడ,ప్రభాతవార్త:
నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఎన్‌కేపి స్ట్రైకర్స్ వారి ఆ్వద్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన వారికి మొదటి భహుమతిగా 20116 రూ. ట్రోఫి పొందిన పరకాల జట్టు ఈగల్ వారియర్స్‌కు, ద్వితీయ భహుమతి 10226 రూ. నర్సక్కపల్లి విరాట్11 జట్టుకు పరకాల ఎస్సై రవిందర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నడికూడ మండల అద్యక్షుడు బుర్ర దేవెందర్ గౌడ్, పరకాల మండల అద్యక్షుడు కట్కూరి దేవెందర్ రెడ్డి, పరకాల కౌన్సిలర్ జయమ్మ, నాయకులు పర్నెం మల్లారెడ్డి, నర్సక్కపల్లి గ్రామ కమిటి అద్యక్షుడు కుమారస్వామి గ్రామ వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులర్ చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలోని 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ అయ్యేవిధంగా ప్రభుత్వంపైన ఒత్తిడి చేయాలని చెప్పి ఆదివారం నాడు టీఎస్‌యుటీఎఫ్ కార్యాలయంలో టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఇందుకు స్పందించిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ తాను ప్రభుత్వంపైన ఒత్తిడి తేవడానికి ప్రయత్నం చేస్తానని, శాసనమండలిలో మాట్లాడుతానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్, నాయకులు ఆర్డీప్ర సాద్, జరుపుల చందులాల్, డాక్టర్ మధుకర్, డాక్టర్ ప్రభాకర్ తది తరులు పాల్గొన్నారు.

# డాక్టర్లే ప్రత్యక్ష దేవుళ్లు

- హైవేలై జరిగే ప్రమాదాల్లో క్షత గాత్రులకు తక్షణ వైద్యం అందించండి
- పేదవాడికి సైతం నాణ్యమైన సేవలు అందించండి
- తెలంగాణ రాష్ట్ర ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ సదస్సులో బండి సంజయ్



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** సమాజంలో ఏ రంగానికి లేని గౌరవం ఒక్క వైద్య వృత్తికే ఉందని, అందుకే డాక్టర్‌లను ప్రత్యక్ష దేవుళ్లుగా భావిస్తూ వైద్యో నారాయణోహరి అని పిలుస్తుంటారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం కరీంనగర్ బైపాస్ సమీపంలోని వి కన్వెన్షన్‌లో జరిగిన తెలంగాణ ఆర్థోపెడిక్ డాక్టర్ అసోసియేషన్ 9వ సదస్సుకు బండి సంజయ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అదేవిధంగా అసోసియేషన్ రాష్ట్ర నాయకులు డాక్టర్ గురువారెడ్డి, బంగారుస్వామి సహా పలువురు డాక్టర్లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆర్థోపెడిక్ సర్జన్స్ 9వ సదస్సును కరీంనగర్‌లో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని, మూడు రోజులుగా జరుగుతున్న ఈ సదస్సులో భాగంగా ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. మాములుగా ఇట్లాంటి కాన్ఫరెన్స్‌లు ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కత్తా వంటి మెట్రో నగరాల్లో పెడతారని, ఇంత గొప్ప కాన్ఫరెన్స్‌ను తన పార్లమెంట్ పరిధి కరీంనగర్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. నిత్యం బిజీబిజీగా ఉండే డాక్టర్లంతా వెయ్యిమందికి పైగా ఇక్కడ ఒకేచోట కలవడం కూడా మామూలు విషయం కాదని, ఢిల్లీ ఎయిమ్స్, ముంబయి, హైదరాబాద్, బెంగళూరు, కోల్ కత్తా వంటి నగరాల్లోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో పేరుగాంచిన సర్జన్స్ ఇక్కడికి వచ్చి ఆర్థోపెడిక్ రంగంలో వస్తున్న మార్పులను, లేటెస్ట్ టెక్నాలజీని, కొత్త కొత్త సర్జరీ పద్ధతులను ప్రాక్టికల్‌గా వివరిస్తూ జూనియర్ డాక్టర్‌లను అనేక విషయాలపై అవగాహన కల్పిస్తుండటం గొప్ప విషయమని, దీని ద్వారా పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రుల్లో నిర్వహించే సర్జరీలపై కూడా మారుమూల ప్రాంతాల్లో పనిచేసే డాక్టర్లకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగే



అవకాశముంది అని అన్నారు. నాకు చాలా బాధ కలిగించే విషయం ఏందంటే, హైవేపై నిత్యం యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని, సకాలంలో చికిత్స అందక, ఆపరేషన్లు చేయకపోవడంతో ప్రాణాలు కోల్పోతున్నారని, మనం ఎన్ని పనులు చేసినా, ఎంత సాయం చేసినా ప్రాణం కంటే విలువైనది ఏది లేదని, ఇన్‌టైంలో వాళ్లను ఆదుకోకపోతే ఆ తరువాత మనం ఎంత చేసినా, ఎంత బాధపడ్డా ప్రయోజనం ఉండదని, అందుకే మోడీ ప్రభుత్వం వచ్చాక నేషనల్ హైవేల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారని, అయిన అక్కడక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని, అప్పుడు మీ రోల్ చాలా ముఖ్యం అని గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రమాదాల కారణంగా ప్రాణాలు కోల్పోతున్న వారిలో పేద, మధ్య తరగతి కుటుంబాలే ఎక్కువగా ఉంటున్నాయని, ఎందుకంటే యాక్సిడెంట్స్ కాగానే ఆసుపత్రులకు వెళితే సర్జరీల పేరుతో పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారని, డబ్బునోళ్లు ఎట్లాగూ ఎంత ఖర్చైనా వెనుకాడకుండా సర్జరీలు చేయించుకుంటూ ప్రాణాలు కాపాడుకుంటున్నారని, కానీ డబ్బు లేనివాళ్ల పరిస్థితి ఏంటని, డబ్బులు లేవని వాళ్ల ప్రాణాలను గాలికి వదిలేయడం మహా పాపం అని, ఈ విషయంలో మనం మానవతా ధృక్పథంతో వ్యవహరించాలని, అదే సమయంలో ప్రభుత్వ పరంగా కూడా ఏం చేయాలనే దానిపై మీరు సూచనలివ్వండని, ఆయుష్మాన్ భారత్ స్కీంలో ఆర్థోపెడిక్‌కు సంబంధించి అన్ని చికిత్సలున్నాయని, కాకపోతే అవి ప్రభుత్వ ఆసుపత్రులకే పరిమితం చేశారని, ఈ కార్డు ఉన్న వాళ్లంతా రూ.5లక్షల వరకు చికిత్స తీసుకోవచ్చు అన్నారు. ఆర్థోపెడిక్ సమస్యలపై కరీంనగర్ ఆసుపత్రులకు, తెలంగాణలోని ఆసుపత్రులకు వచ్చే రోగులకు, ముఖ్యంగా పేదలకు తక్కువ ఖర్చుతో ట్రీట్ మెంట్, సర్జరీలు అందించేందుకు సాయపడాలని కోరారు.

# జనవాసాల్లో డంపింగ్ యార్డ్

- దుర్వాసన వెదజల్లుతున్న వైనం

**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక కర్ణంకుంట ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో దుర్వాసనతోపాటు చెత్తను కాల్చిన పొగ రావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామ వీధుల నుంచి సేకరించిన చెత్తను ప్రతి రోజూ పల్లె ప్రకృతి వనం పక్కనే పోగు చేసి, రెండు, మూడు రోజులకోసారి చెత్తను కాల్చడంతో దాని నుంచి వచ్చిన పొగ సమీప ఇళ్లలో చేరి ప్రజల ప్రాణాలకు ముప్పుగా వాటిల్లుతుందని అన్నారు. కాలనీవాసులకే కాకుండా పొగ గాలిలో కలిసి పోయి గాలి ద్వారా ఊరిలో వాడవాడలా విస్తరించడంతో అటు పిల్లలకు, వృద్ధులకు శ్వాస కోస వ్యాధుల బారీన పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. రెండు, మూడు సార్లు స్థానిక గ్రామ పంచాయతీలో ఫిర్యాదు చేయగా, గ్రామ పంచాయతీ వారు పట్టించుకోలేదన్నారు. ఊరిలో శ్మశాన వాటిక కూడా ఇండ్లకు దగ్గరలో



నిర్మించడం వల్ల శవాలను కాల్చడంతో వాసనతో భరించలేకపోతున్నామని అన్నారు. ఇదిలా ఉండగా, పక్కనే పల్లె ప్రకృతి వనంలోనే చెట్లు పొగకు ఎండిపోతున్నాయని పల్లె ప్రకృతి వనంకు కూడా డంపింగ్ యార్డ్ శాపంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. డంపింగ్ యార్డ్‌ను, అలాగే శ్మశాన వాటికను ఊరికి దూరంలో గల ప్రభుత్వ భూమిలోకి మార్చాలని అన్నారు.

# క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి కాదు, అందరం కలిసి నిర్మూలిద్దాం

- క్యాన్సర్ పరీక్షలకు మహిళలు భయపడాల్సిన అవసరం లేదు
- ఉచిత క్యాన్సర్ అవగాహన, నిర్ధారణ పరీక్షల వైద్య శిబిరం ప్రారంభం
- ప్రారంభించిన మాజీ ఎంపీ వినోద్, ఎమ్మెల్యే కమలాకర్





**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** క్యాన్సర్ అనేది ప్రాణాంతక వ్యాధి కాదని, దానిని అందరం కలిసి నిర్మూలిద్దాం అని, నేడు సాధారణ జబ్బుగా క్యాన్సర్ మారిందని కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నగరంలోని స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత క్యాన్సర్ అవగాహన, నిర్ధారణ పరీక్షల వైద్య శిబిరాన్ని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్‌తో కలిసి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. క్యాన్సర్‌ను మొదట్లో నిర్ధారిస్తే వ్యాధి నయం చేసుకోవచ్చుని, క్యాన్సర్ అనగానే బావితరం ఏమవుతుందో అనే ఆందోళన నేడు నెలకొందని అన్నారు. క్యాన్సర్ పరీక్షలకు మహిళలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజలకు సేవచేసే భాగ్యం వైద్యులకు దక్కిందని, వైద్యులు క్యాన్సర్ నిర్మూలన కోసం అవసరం అయితే నిర్బంధ పరీక్ష జరిపి వారి కుటుంబాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, కార్పొరేటర్లు వాల రమణ రావు, గుగ్గిల్ల జయశ్రీ, ఎడ్ల సరిత, పిట్టల వినోద, నాంపల్లి శ్రీనివాస్, గంట శ్రీనివాస్, కుర్ర తిరుపతి, మాజీ ఎంపీ వినోద్ సతీమణి వైద్యురాలు మాధవి, పలువురు ప్రతిమ చల్మెడ ఆసుపత్రుల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బమల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ దుబ్బ మల్లిఖార్జున స్వామి వారిని ఆదివారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అభినయ్ రావు, భోగం వెంకటేష్, జక్కే రవీందర్, కొలుగూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**ఓదెల, ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లాలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. మేడారం జాతర సమయం దగ్గర పడుతుండడంతో ఆదివారం జాతర రోజు కావడంతో భక్తుల రద్దీ అధికంగా పెరగడంతో స్వామివారి దర్శనానికి క్యూ లైన్ లో భక్తులు బారులు తీరారు. శ్రీ మల్లిఖార్జున స్వామి కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి అని భక్తులు నమ్మకం. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చనలు, పట్నాలు, పుట్టు వెంట్రుకలు, కోడెను కట్టుట, బోనాలు తదితర మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా ఆలయ ఈవో బి. సదయ్య భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.



# రాజన్న క్షేత్రంను దర్శించుకున్న తీన్మార్ మల్లన్న

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలిసారి వేములవాడ రాజన్నను దర్శించుకునేందుకు వచ్చానని, భక్తులకు అనుగుణంగా రాజన్న ఆలయం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు. తప్పకుండా మరోసారి కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకుంటామని తెలిపారు.

